


సమాజమే దేవాలయం... ప్రజలే దేవుళ్ళు

# చైతన్యరథం

e-paper



సంకలనం : తెలుగుదేశం పార్టీ | 13 అక్టోబర్ 2022 గురువారం - అమరావతి | సంపుటి : 1 | సంచిక : 237


ఉత్తరాంధ్ర అభివృద్ధిపై ఈఎస్‌సి దెబ్బకు

## గూబ గుయ్యిమందా జగన్‌రెడ్డీ?

- ప్రాంతాల అభివృద్ధిపై సెల్ఫ్ గోలేలా?
- నారా లోకేష్ వ్యంగ్యాస్త్రాలు



6

మూడు ముక్కలాటతో

## ప్రాంతీయ, కుల చిచ్చు

టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు



7

ఉత్తరాంధ్ర దోపిడీయే లక్ష్యంగా

## జగన్‌రెడ్డి కుట్ర రాజకీయాలు

టిడిఎల్‌పి ఉపనేత నిమ్మల రామానాయుడు



8

ఉత్తరాంధ్రను కబళిస్తున్న...

# వైసిపి మూకపై పోరాడండి!

- ప్రజలు, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకు అండగా నిలుద్దాం
- ముందస్తు ఎన్నికలకు కేడర్ సిద్ధంగా ఉండండి
- గెలుస్తారన్న నమ్మకం కలిగించిన వారికే టిక్కెట్లు
- తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు



4

మరోమారు సిఐడి పోలీసుల బరితెగింపు...

# టిడిపి మీడియా కోఆర్డినేటర్ నరేంద్ర అరెస్టు

- రాత్రివేళ దొంగల్లా ఇంట్లో చొరబడిన పోలీసులు
- నోటీసు ఇవ్వకుండానే హడావిడిగా తరలింపు
- నరేంద్రకు ఏం జరిగినా సిఐడిదే బాధ్యతన్న భార్య సౌభాగ్యం
- కుటుంబసభ్యులకు ఫోన్‌లో అధినేత పరామర్శ
- పార్టీ అండగా ఉంటుందన్న అధినేత చంద్రబాబు



5

జగన్‌రెడ్డికి అధికారం ఇచ్చింది

## భూదోపిడీ కోసమా?

మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్



9

ఉత్తరాంధ్ర అభివృద్ధి అంటే

## వైసీపీ మంత్రుల అభివృద్ధి కాదు

మాజీ ఎమ్మెల్యే కూన రవికుమార్



10

# మహాపురుషుడి మైలురాళ్లు

## ఎయిర్‌పోర్ట్‌ల రూపకల్పన



విజయవాడ, తిరుపతి,
విశాఖపట్నం, వరంగల్
నగరాలలో
ఎయిర్‌పోర్ట్‌ల నిర్మాణానికి
ప్రణాళిక రూపొందించిన
అన్న ఎన్.టి.ఆర్.

- టి.డి జనార్ధన్

## మన చంద్రన్న


అభివృద్ధి, సంక్షేమ విజనరీ

### పాఠశాలలకు ఫైబర్ గ్రిడ్ సేవలు

8 లక్షల మంది విద్యార్థులకు
లబ్ధిచేకూరేలా మారుమూల
గ్రామాల్లోని 7,500
పాఠశాలలకు ఫైబర్ గ్రిడ్ సేవలు
అందుబాటులోకి తీసుకొచ్చారు
మన చంద్రన్న

- టి.డి. జనార్ధన్




సమాజాన్ని మార్చాలంటే
ఒక వెల్లువలా
ప్రజా చైతన్యం పెల్లుబకాలి.
నిస్వార్థ సేవకులు
రాజకీయాల్లోకి రావాలి
#100YearsOfNTR #NTRLivesOn


బీసీ డిక్లరేషన్ హామీలు ఏమయ్యాయి జగన్‌రెడ్డి?
తేది : 17-02-2019
స్థలం : పశ్చిమగోదావరి జిల్లా, ఏలూరు
హామీ : బీసీలు ఆత్మహత్య చేసుకున్నా, అకాల మరణం చెందినా రూ.7 లక్షలు పరిహారం
113
98% హామీల అమలు అంటే ఇదేనా?
వెనుకబడిన వర్గాల సర్వతోముఖాభివృద్ధి సాధనే లక్ష్యంగా
వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో
బీసీ గర్జన
నేడు
హామీ అమలు కాలేదు...
న్యాయబద్ధంగా
రావాల్సిన పరిహారం
కూడా నిలిపేశారు
మాట తప్పి బీసీల బ్యాక్ బోన్ విరిచిన జగన్‌రెడ్డి

# ఉత్తరాంధ్రను కబళిస్తున్న వైసిపి మూకపై పోరాడండి!

- ప్రజలు, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకు అండగా నిలుద్దాం
- ముందస్తు ఎన్నికలకు కేడర్ సిద్ధంగా ఉండండి
- గెలుస్తారన్న నమ్మకం కలిగించిన వారికే టిక్కెట్లు
- తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు



అమరావతి(చైతన్యరథం), అక్టోబర్ 12: విశాఖను మింగేసి.. ఉత్తరాంధ్రను కబళిస్తున్న వైసీపీ మూకపై పోరాడాలని తెలుగుదేశంపార్టీ శ్రేణులకు అధినేత చంద్రబాబునాయుడు పిలుపునిచ్చారు. విశాఖను కొల్ల గొట్టి.. కంపెనీలను వెళ్లగొట్టిన వారు అక్కడి ప్రజల గురించి ఇప్పుడు మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. సేవ్ ఉత్తరాంధ్ర పేరుతో ప్రజల, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకు మనం నిలబడాల్సి ఉందని అన్నారు. మూడు రాజధానులంటూ జగన్ మోసపూరిత ప్రకటనలతో ప్రజల మధ్య విద్వేషాలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. తెలుగు దేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జులు,ముఖ్యనేతలతో జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా చంద్రబాబు మాట్లాడారు. ఉత్తరాంధ్ర పరిణామాలు, పార్టీ సభ్యత్వ నమోదు, బాదుడే బాదుడు కార్యక్రమాలు, ఓటర్ వెరిఫికేషన్ వంటి అంశాలపై నివేదికల ఆధారంగా రివ్యూ చేశారు. ఈ అంశాల్లో వెనుకబడి ఉన్న నేతలను స్పీడు పెంచాలని గట్టిగా సూచించారు. సేవ్ ఉత్తరాంధ్ర పేరుతో ప్రజల, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకు మనం నిలబడాలని చంద్రబాబు అన్నారు. విశాఖలో వేల ఎకరాలను, వేల కోట్ల ఆస్తులను వైసిపి గద్దలు చెరబడుతున్న వైనాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. మూడు రాజధానులు సాధ్యం కాదని కోర్టులు స్పష్టంగా చెపుతున్నా... ఉత్తరాంధ్ర, రాయలసీమలలో రాజధానులు అంటూ జగన్ జనాన్ని మోసం చేస్తున్నారని అన్నారు. సాగునీటి రంగంలో ఎవరిహయాంలో ఎక్కువ మేలు జరిగిందో ఈఎన్సి నారాయణరెడ్డి మీడియా సమావేశం ద్వారానే స్పష్టంగా తెలిసిపోయిందని... దీనికి వైసిపి మంత్రులు ఏం సమాధానం చెపుతారని చంద్రబాబు ప్రశ్నించారు.

**గెలుస్తామన్న నమ్మకం కలిగిస్తేనే...!**

మేముగెలుస్తామనే నమ్మకాన్ని నేతలుతనకు కల్పించాలని చంద్రబాబు అన్నారు. తమ పనితీరు ద్వారా తాము గెలిచే అభ్యర్థులు అనివారు ప్రూవ్ చేసుకోవాలని..లేకపోతే భిన్నమైననిర్ణయాలు ఉంటాయని చెప్పారు. నేతలు,కార్యకర్తలంతా ముందస్తు ఎన్నికలకు నేతలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గాల్లో గెలుస్తామనే నమ్మకం కల్పించిన వారికే టిక్కెట్లు కేటాయిస్తామని స్పష్టంచేశారు. ఇందుకు నేతలు క్షేత్రస్థాయిలో చేసే పోరాటం, కార్యక్రమాలే ప్రాతిపదికగా ఉంటాయని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగుల నుంచి సామాన్యుల వరకు జగన్ పాలనతో విసిగిపోయారని చంద్రబాబు అన్నారు. ఏపీలో వైసీపీ పాలనతో నష్టపోని వర్గమంటూ లేదు. ప్రభుత్వంపై ప్రజావ్యతిరేకతను పార్టీకి అనుకూలంగా మార్చుకోవాలని అన్నారు. ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లేక యువత తీవ్రంగా నష్టపోయారని...వారంతా గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థులకు ఓటు వేసేలా చూడాలని నేతలకు సూచించారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు ఇంచార్జ్‌లు గట్టిగా పనిచెయ్యాలని చంద్రబాబుసూచించారు. బోల్డ్‌గా ఉండే బాలకృష్ణ శైలితో ఆహా షో అంత హిట్ అయ్యింది. నాటి అధికార మార్పిడి విషయంలో వాస్తవంగా జరిగిందేంటనేది ఆ షోలో చర్చకు వచ్చిందని అన్నారు. దశాబ్దాలుగా తనపై బురద జల్లుతున్న అంశంపై ఓపెన్‌గా మాట్లాడానని చంద్రబాబునాయుడు పేర్కొన్నారు.

# సర్పంచులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయండి

- నిధుల మళ్లింపు నిబంధనలకు విరుద్ధం
- ముఖ్యమంత్రి జగన్‌కు నారా లోకేష్ లేఖ



అమరావతి (చైతన్యరథం), అక్టోబర్ 12: 14, 15 ఆర్థిక సంఘం నిధులు అక్రమంగా మళ్లించుకున్న వైసీపీ సర్కారు దోపిడీపై ఆందోళనకి దిగిన సర్పంచులపై నమోదుచేసిన అక్రమకేసులను ఉపసంహరించుకోవాలని తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన నారా లోకేష్ ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి లోకేష్ బుధవారం ఈ మేరకు ఒక లేఖ రాశారు.

లోకేష్ రాసిన లేఖ సారాంశం ఇలా ఉంది. పల్లెలే ప్రజాస్వామ్యానికి పట్టుకొమ్మలు అని మహాత్మా గాంధీ పేర్కొన్నారు. మహాత్ముడి ఆశయాలకు అనుగుణంగా పని చేస్తున్నస్థానిక సంస్థలను మూడున్నర సంవత్సరాలుగా నిర్వీర్యం చేసేలా ప్రభుత్వ చర్యలు ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం 14, 15 ఆర్థిక సంఘం నుండి మంజూరు చేసిన రూ.7,660 కోట్లను పంచాయతీల ఖాతాల నుండి దారి మళ్లించారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన రూ.948 కోట్ల రూపాయల నిధులను కూడా రాష్ట్ర ప్రభుత్వం పక్క దారి పట్టించే ప్రయత్నం చెయ్యడం అన్యాయం. పైగా ఆ సొమ్మును విద్యుత్ బిల్లులకు చెల్లించామని పేర్కొనడం దుర్మార్గం. 1984నుండి గ్రామ పంచాయతీలకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తుంటే ఇప్పుడు కేంద్రం ఇచ్చిన నిధులు విద్యుత్ బిల్లుల పేరుతో లాక్కోవడం ఎంత వరకు సమంజసం?

**నిబంధనలకు విరుద్ధంగా దారిమళ్లింపు**

ఒక వేళ చెల్లించినా కేంద్ర ఆర్థిక సంఘం నిధులలో కేవలం 10 శాతం మాత్రమే విద్యుత్ అవసరాలకు వాడాలని ఆర్థిక సంఘం నిబంధనల్లో ఉంటే.. మొత్తం నిధులు విద్యుత్ అవసరాలకంటూ లాక్కోవడం పంచాయతీలను నిర్వీర్యం చేయడమే. నిజంగా పంచాయతీల విద్యుత్ బిల్లుల కోసమే చెల్లించినట్లైతే సర్పంచులకు చెప్పకుండా, చెక్కులపై సర్పంచుల సంతకాలు లేకుండా నిధులు లాక్కోవడం దొంగిలించడమే అవుతుంది. రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే గ్రామాల్లోని విద్యుత్ దీపాలకు మీటర్లు, వాటి బిల్లుల వివరాలతో శ్వేతపత్రం విడుదల చేయాలి. ఒకవేళ విద్యుత్ బకాయిల కోసమే ఆర్థికసంఘం నిధులు మళ్లించడం నిజమైనా ప్రభుత్వ లెక్కల ప్రకారం రాష్ట్రంలోని ఒక్కో పంచాయతీకి సగటున రూ.60 లక్షల బిల్లు వచ్చిందనడం సాధ్యమేనా? ప్రభుత్వ చర్యల కారణంగా... పంచాయతీల ఖాతాల్లో నిధులు లేక సర్పంచులు పాలనని గాలికొదిలేశారు. గ్రామాల్లో తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ, శానిటేషన్, లైటింగ్ వంటి ఎన్నో సమస్యలపై ప్రజలు నిలదీస్తుండడంతో తప్పని పరిస్థితుల్లో అప్పులు చేసి పనులు చేస్తున్నారు. ఇప్పటికే వందలాది మంది సర్పంచులు చేసిన అప్పులు తీర్చలేక పనులకి వెళ్లి కుటుంబాలను పోషించుకుంటున్నారు.

**జీతాలివ్వలేక రోడ్లు ఊడుస్తున్నారు!**

రోడ్లు ఊడ్చేవారికి జీతాలు ఇవ్వలేక కొంత మంది తామే ముందుకు వచ్చి రోడ్లు ఊడుస్తున్నారు. మరికొంత మంది ఉపాధి కోసం ఇతర రాష్ట్రాలకు వెళ్లిన ఘటనలూ వెలుగులోకి వచ్చాయి. మరోవైపు 14, 15 ఆర్థిక సంఘం నిధులు వెనక్కి ఇవ్వాల్సిందిగా డిమాండ్ చేస్తూ, ఆందోళనకు దిగిన సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పాపారావుతో సహా 32 మందిపై కేసులు పెట్టి, అరెస్టు చేయడం దుర్మార్గం. తమ పంచాయతీల నిధులు అక్రమంగా మళ్లించవద్దని శాంతియుతంగా సర్పంచులు నిరసన తెలపడం నేరమా సీఎం గారూ?పంచాయతీ ఖాతాల నుండి దోచేసిన సొమ్మును తక్షణమే ఆయా ఖాతాల్లో జమ చేయాలి. సర్పంచులపై నమోదు చేసిన కేసుల్ని విత్‌డ్రా చేయాలి. పంచాయతీల అభివృద్ధికి అదనంగా నిధులివ్వాల్సిన మీ సర్కారు కేంద్రం విడుదల చేస్తున్న ఆర్థిక సంఘం నిధులు దోచేయడం నేరం కాదా సీఎం గారూ. ఇప్పటికైనా రకరకాల పేర్లతో పంచాయతీల నిధులు అక్రమమళ్లింపుని ఆపాలి.సర్పంచులు న్యాయబద్ధంగా డిమాండ్ చేస్తున్న గౌరవవేతనం, హెల్త్ కార్డ్స్, బీమా, ప్రోటోకాల్ అంశాలు వెంటనే పరిష్కరించాలని లోకేష్ విజ్ఞప్తి చేశారు.

### మరోమారు సిఐడి పోలీసుల బరితెగింపు...

# టిడిపి మీడియా కోఆర్డినేటర్ నరేంద్ర అక్రమ అరెస్టు

- రాత్రివేళ దొంగల్లా ఇంట్లో చొరబడిన పోలీసులు
- నోటీసు ఇవ్వకుండానే హడావిడిగా తరలింపు
- నరేంద్రకు ఏం జరిగినా సిఐడిదే బాధ్యతన్న భార్య సౌభాగ్యం
- కుటుంబసభ్యులకు ఫోన్‌లో అధినేత పరామర్శ
- పార్టీ అండగా ఉంటుందన్న చంద్రబాబునాయుడు



(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - అమరావతి)

ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి జేబుసంస్థగా మారిన ఏపి సిఐడి మరో మారు నిబంధనలను తుంగలో తొక్కి బరితెగించింది. తెలుగుదేశంపార్టీ కేంద్ర కార్యాలయ మీడియా కోఆర్డినేటర్ దారపునేని నరేంద్రబాబును బుధవారం రాత్రి అక్రమంగా అరెస్టుచేసి సిఐడి కార్యాలయానికి తరలించారు. మఫ్టీలో ఉన్న 7గురు సిఐడి పోలీసులు రాత్రి ఏడుగంటల సమయంలో అరండల్‌పేట పదోలైన్‌లో నరేంద్ర నివాసముంటున్న అపార్ట్‌మెంట్‌పైకి ఒక్కసారిగా దాడిచేశారు. నరేంద్రను ఎందుకు అదుపులోకి తీసుకుంటున్నారని కుటుంబ సభ్యులు ప్రశ్నిస్తున్నప్పటికీ లెక్కచేయకుండా పోలీసు వ్యాన్‌లో ఎక్కించారు. ఎటువంటి కారణాలు తెలపని ఒక చేతిరాత తోకూడిన తప్పుడునోటీసును ఆయనభార్యకు అందజేశారు.అందులో 120(బి), 505(2), 153(ఎ) సెక్షన్లకింద అరెస్టు చేస్తున్నట్లుగా ఉంది.ఏ నేరం చేశారని ఈ సెక్షన్లన్నీ బనాయిస్తున్నారో సంబంధిత నోటీసులో పొందుపర్చలేదు. విషయం తెలిసిన వెంటనే నరేంద్ర కుటుంబసభ్యులతో అధినేత చంద్రబాబునాయుడు ఫోన్‌లోమాట్లాడారు. నరేంద్ర అరెస్టుతో ఆందోళనలో ఉన్న కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. నరేంద్రపై పెట్టిన తప్పుడుకేసు కోర్టులో నిలబడదని, పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. నరేంద్ర భార్య సౌభాగ్యం మాట్లాడుతూ... తన భర్తను పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేశారని అన్నారు. నా భర్తను ఎందుకు అరెస్ట్ చేస్తున్నారని అడిగినా పోలీసులు సమాధానం చెప్పలేదన్నారు. నా భర్తకు ఏం జరిగినా వైసీపీ ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలిపారు.అక్రమకేసులతో తమ కుటుంబాన్ని ఇబ్బంది పెట్టేప్రయత్నం చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.

**సిఐడి కార్యాలయం ఎదుట బైఠాయింపు**


దారపునేని నరేంద్ర అక్రమ అరెస్టుకు నిరసనగా పెద్దఎత్తున గుంటూరులోని సిఐడి కార్యాలయం వద్దకు చేరుకున్న కార్యకర్తలు సిఐడి పోలీసుల వైఖరిని నిరసిస్తూ నినాదాలు చేస్తూ బైఠాయించారు. నరేంద్రను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సిఐడి కార్యాలయంవద్దకు చేరుకున్న మాజీమంత్రులు ఆలపాటి రాజేంద్రప్రసాద్, నక్కా ఆనంద్‌బాబు అక్కడ ఉన్న పోలీసులతో వాగ్వివాదానికి దిగారు. నరేంద్రను ఎందుకు అరెస్టు చేశారో చెప్పాలంటూ నిలదీశారు. నరేంద్ర అనారోగ్యంతో ఉన్నారని, తమలో ఇద్దరిని నరేంద్రను చూసివచ్చేందుకు అనుమతించాలని పట్టుబట్టారు. పోలీసులు ఇవేం పట్టించుకోకుండా అక్కడి నుంచి వెళ్లిపోవాలంటూ జులుం ప్రదర్శించారు. కార్యకర్తలు తీవ్రంగా ప్రతిఘటించడంతో నక్కా ఆనంద్‌బాబుతో సహా ఆందోళనకారులను అదుపులోకి తీసుకొని నగరంపాలెం పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. రాత్రి 12గంటల ప్రాంతంలో నగరంపాలెం పోలీస్ స్టేషన్ నుండి స్థానిక నాయకులు అందరినీ వదిలేశారు. నరేంద్రను విచారించి రేపు కోర్టులో హాజరుపరుస్తామని సిఐడి పోలీసులు తెలిపారు.

# సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు విరుద్ధంగా నరేంద్ర అరెస్టు

### ఆయనకు ఏంజరిగినా పోలీసుశాఖదే బాధ్యత • డీజీపికి టిడిపి అధినేత చంద్రబాబునాయుడు లేఖ

అమరావతి (చైతన్యరథం), అక్టోబర్ 12: సుప్రీం కోర్టు అదేశాలకు విరుద్ధంగా సిఐడి పోలీసులు వ్యవహరించారు...వెంటనే నరేంద్రను విడుదల చేయాలని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు రాష్ట్ర డీజీపీకి విజ్ఞప్తి చేశారు.

ఈ మేరకు బుధవారం రాత్రి ఆయన డీజీపీకి ఒక లేఖ రాశారు. టీడీపీ మీడియా కోఆర్డినేటర్ దారపనేని నరేంద్రను సిఐడి పోలీసులు అక్రమంగా అరెస్టు చేశారు. సుమా రు 7 మంది వ్యక్తులు రాత్రి సమయంలో నేమ్ బ్యాడ్జ్ లు కూడా లేకుండా నరేంద్ర ఫ్లాట్‌లోకి ప్రవేశించి, తాము సిఐడికి అని చెప్పి అతన్ని తీసుకువెళ్లారు. ఆరోగ్య సమస్యలు ఉన్న నరేంద్ర ఆరోగ్యానికి సంబంధించి ఏదైనా అవాంఛనీయ సంఘటన జరిగితే మొత్తం పోలీసు శాఖ బాధ్యత వహించాలి. ప్రతిపక్ష టీడీపీ నేతలు, క్యాడర్‌ను టార్గెట్ చేయడంలో సిఐడి పూర్తిగా నిమగ్నమైంది. సెక్షన్ 41A కింద నోటీసు ఇవ్వకుండా అరెస్టు చెయ్యాల్సిన అవసరం ఏముంది? ఇదే కేసులో అంకబాబును అరెస్టు చేసినందుకు కోర్టు సిఐడి పోలీసులకు షోకాజ్ నోటీసు జారీ చేసిన విషయం గుర్తులేదా? సుప్రీం కోర్టు మార్గదర్శకాలకు విరుద్ధంగా రాత్రి సమయంలో నరేంద్రను అరెస్టు చేయాల్సిన అవసరం ఏంటి? టీడీపీ కార్యాలయంపై వైఎస్‌ఆర్‌సిపి దాడి చేసి ఏడాది గడిచినా ఇప్పటికీ పోలీసులు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. సిఐడి తనంతట తానే ఒక చట్టం అని భావిస్తుంది. వైఎస్సార్ సీపీ ప్రతీకార రాజకీయాలకు సీఐడీ సహకారం విస్మయం కలిగిస్తోంది. అధికారపార్టీ ప్రయోజనాల కోసం సిఐడి దిగజారడం బాధాకరం. బాధితులను బెదిరించడం, కస్టడీలో చిత్రహింసలకు గురిచేయడం కోసమే పోలీసులు ఈ తరహా అరెస్టులు చేస్తున్నారు. దారపనేని నరేంద్రను వెంటనే బేషరతుగా విడుదల చేయాలని, భవిష్యత్తులో ఇలాంటి అక్రమ అరెస్టులు జరగకుండా చూడాలని డీజీపీకి విజ్ఞప్తి చేశారు.



### టిడిపి శ్రేణులను భయబ్రాంతులను చేసేందుకే

# దారపునేని నరేంద్ర అక్రమ అరెస్టు

- 41ఎ నిబంధనను తుంగలో తొక్కిన సిఐడి పోలీసులు
- కోర్టులు చీవాట్లు పెట్టినా మారని పోలీసుల తీరు
- టిడిపి అధినేత చంద్రబాబునాయుడు ఆగ్రహం



అమరావతి (చైతన్యరథం), అక్టోబర్ 12: తెలుగు దేశంపార్టీ కేంద్ర కార్యాలయ మీడియా కోఆర్డినేటర్ దారపనేని నరేంద్రను సిఐడి పోలీసులు అరెస్టు చెయ్యడాన్ని పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు తీవ్రంగా ఖండించారు. కోర్టు ఎన్నిసార్లు చీవాట్లు పెట్టినా సిఐడి పోలీసుల తీరుమారడం లేదని చంద్రబాబు మండిపడ్డారు. ఇదే కేసులో జర్నలిస్ట్ అంకబాబు అరెస్టును కోర్టు తప్పు పట్టిన విషయాన్ని చంద్రబాబు గుర్తు చేశారు. పార్టీ కార్యాలయంలో పనిచేసే వారిని అరెస్టు చేసి భయపెట్టాలనే సిఎం జగన్ వైఖరిని ఖండించారు. ఇటువంటి కేసుల్లో 41ఎ నోటీసు ఇవ్వాలన్న నిబంధనలు స్పష్టంగా చెపుతున్నా... పోలీసులు అందుకు భిన్నంగా వ్యవహరించడంపై చంద్రబాబు ఆగ్రహం వ్యక్తంచేశారు. నోటీసులు ఇవ్వకుండా రాత్రి పూట చేస్తున్న అరెస్టులు కోర్టులో నిలబడవని చంద్రబాబు అన్నారు. అక్రమ అరెస్టులపై పోలీసులను కోర్టు షో కాజ్ అడిగినా వారి తీరు మారకపోవడాన్ని తప్పు పట్టారు. దీనికి అధికారులు తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. వెంటనేపార్టీ నేత నరేంద్రను విడుదల చేయాలని పార్టీ అధినేత చంద్రబాబు డిమాండ్ చేశారు.



## జగన్‌రెడ్డి ప్రైవేటు సైన్యంలా వ్యవహరిస్తున్న సిఐడి

**టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్**

అమరావతి (చైతన్యరథం), అక్టోబర్ 12: జగన్‌రెడ్డి ప్రైవేటు సైన్యంగా మారిన ఏపీ సీఐడీ అర్ధరాత్రి అరాచక అరెస్టులకి మరోసారి తెగబడిందని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ దుయ్యబట్టారు. టిడిపి మీడియా కోఆర్డినేటర్ దారపనేని నరేంద్ర ఇంట్లో చొరబడి మరీ సీఐడీ అక్రమ అరెస్టు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. నరేంద్రని ఏ కేసులో అరెస్టు చేశారో కూడా చెప్పలేని తప్పుడు అరెస్టులు ఇంకెన్నాళ్లు? అక్రమ అరెస్టులపై కోర్టు ఎన్నిసార్లు చీవాట్లు పెట్టినా సిఐడి తీరు మారడం లేదు. 41A నోటీసు ఇవ్వాలని నిబంధనలు స్పష్టంగా చెబుతున్నా.. అక్రమ అరెస్టుకి తెగబడిన అధికారులు కోర్టు ముందు దోషులుగా నిలబడక తప్పదు. నరేంద్రకి తెలుగుదేశంపార్టీ అన్నివిధాలా అండగా ఉంటుందని లోకేష్ పేర్కొన్నారు.

## వైసిపి భూదందా నుంచి దారిమళ్లించేందుకే!

**టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు**

అమరావతి (చైతన్యరథం), అక్టోబర్ 12: టీడీపీ మీడియా కో-ఆర్డినేటర్ దారపనేని నరేంద్ర అరెస్టు అక్రమమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రంగా ఖండించారు. విశాఖలో వైసీపీ భూదందా బయటకు వచ్చింది. దాన్ని దారి మళ్లించేందుకు మళ్లీ అరెస్టుల పర్వానికి తెరలేపారు. 41ఏ నోటీసులు ఇవ్వకుండా ఎలా అదుపులోకి తీసు కుంటారు. ఇది సుప్రీం ఆదేశాలను కాలరాయడం కాదా? అక్రమ అరెస్టులపై మొన్న కోర్టు షోకాజ్ నోటీస్ ఇచ్చినా సిగ్గులేదు. న్యాయస్థానాలు ఇస్తున్న ఆదేశాలను ఏ విధంగా తుంగలో తొక్కుతారు? వారానికొక టీడీపీ నేతను అదుపులోకి తీసుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు.



### ఉత్తరాంధ్ర అభివృద్ధిపై ఈఎన్‌సి

## దెబ్బకు గూబ గుయ్యిమందా జగన్‌రెడ్డీ?

**ప్రాంతాల అభివృద్ధిపై సెల్ఫ్ గోలేలా?**

**నారా లోకేష్ వ్యంగ్యాస్త్రాలు**



అమరావతి: గుడ్ మార్నింగ్ జగన్‌రెడ్డి... మీ ఈఎన్‌సి దెబ్బకి ఉదయాన్నే గూబ గుయ్యమని ఉంటుందే అని తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఉత్తరాంధ్ర గురించి మాటాడే నైతిక హక్కు మీకు లేదని మీ ప్రభుత్వమే ప్రకటించడం దేవుడి స్క్రిప్ట్. దోచుకోవడం దాచుకోవడం మాత్రమే తెలిసిన మీరు ప్రాంతాల అభివృద్ధి గురించి మాట్లాడటం సెల్ఫ్‌గోల్ వేసుకోవడమేనంటూ లోకేష్ చురకలంటించారు.

## సాంప్రదాయాలకు విరుద్ధంగా సిరిమానోత్సవం

**టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్**

అమరావతి(చైతన్యరథం), అక్టోబర్ 12: ఉత్తరాంధ్రుల కల్పవల్లి పైడితల్లి అమ్మవారి సిరిమానోత్సవాన్ని జగన్‌రెడ్డి సర్కారు సంప్రదాయాలకు విరుద్ధంగా జరిపి భక్తుల మనోభావాలను తీవ్రంగా గాయపరిచిందని తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. సాయంత్రం 5.30 గంటలకు ముగియాల్సిన సిరిమానోత్సవాన్ని చీకటి పడ్డాక సాయంత్రం 5.30 దాటాక ఆరంభించడమేంటి? పైడితల్లి అమ్మ వారి సిరిమానోత్సవంని ఇష్టారాజ్యంగా నిర్వహించి అమ్మవారి ఉత్సవంలో అపచారం చేసింది ప్రభుత్వం. రామతీర్థంలో రాముని విగ్రహం తలనరికిన వాళ్లను నేటికి పట్టుకోలేని శిశుపాల ప్రభుత్వం పాపాలు పండాయని లోకేష్ అన్నారు.



## సిఐడి దుర్మార్గాలకు అంతులేకుండా పోయింది

**-పిఎసి చైర్మన్ పయ్యావుల కేశవ్**

అమరావతి(చైతన్యరథం), అక్టోబర్ 12: సీఐడీ దుర్మార్గాలకు అంతు లేకుండా పోయిందని పబ్లిక్ ఎకౌంట్స్ కమిటీ చైర్మన్ పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. బందిపోటు దొంగల మాదిరి ఇంట్లో దూరి అరెస్టు చేస్తున్నారు. చట్టాలను ఉల్లంఘించి అరెస్టులు చేయాలని రాజారెడ్డి రాజ్యాంగం చెబుతోందా? అని మండిపడ్డారు. నరేంద్ర అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నా. తక్షణమే నరేంద్రను విడుదల చేయాలి. దేశం మొత్తం ఏపీ సీఐడీని ఛీ కొడుతోందని కేశవ్ పేర్కొన్నారు.

# మూడు ముక్కలాటతో ప్రాంతీయ, కుల చిచ్చు

- అసెంబ్లీలో మద్దతిచ్చి.. నేడు మడమ తిప్పడం కుట్ర కాదా?
- ఆస్తుల కబ్జాకే విశాఖపై రాబందుల్లా వాలుతున్నారు
- నవరత్నాలు నవమోసాలు
- అమరావతికి మద్దతుగా 83 శాతం ప్రజలు: హిందు సర్వే
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు



అమరావతి, అక్టోబరు 12 (చైతన్యరథం): మూడు ముక్కలాటతో జగన్‌రెడ్డి రాష్ట్రంలో ప్రాంతీయ, కుల చిచ్చు పెడుతున్నారని తెలుగుదేశంపార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు ధ్వజమెత్తారు. నవ రత్నాలు నవ మోసాలయ్యాయని బుధవారం ఆయన ఒక ప్రకటనలో దుయ్యబట్టారు. గడపగడపకు వెళ్లే మంత్రుల్ని, ఎమ్మెల్యేలను ప్రజలు నిలదీస్తున్నారన్నారు. చెప్పుకోవడానికి చేసిన అభివృద్ధి ఏమీలేదని, రూ.2 లక్షల కోట్లు లూటీ చేశారని మండి పడ్డారు. పన్నుల బాదుడు, ధరల వాతలతో ప్రజల్లో తీవ్రవ్యతిరేకత వచ్చినట్లు తెలిపారు. అక్రమ కేసులు, వైసీపీ గూండాల దౌర్జన్యాలపై ప్రజల్లో తిరుగుబాటు పెరుగుతోందన్నారు. తమపై వచ్చిన ప్రజావ్యతిరేకత,అరాచక పాలన నుంచి ప్రజల దృష్టి మరల్చడానికి అబద్ధపు ప్రచారాలతో ప్రాంతీయ, కుల చిచ్చు కుట్రకు జగన్ రెడ్డి గ్యాంగ్ విచిత్ర విన్యాసాలు చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతి రాజధానికి వ్యతిరేకంగా అమరావతిలోనే జగన్‌రెడ్డి పెయిడ్ ఆర్టిస్టులతో నిరాహార దీక్ష శిబిరం నడుపుతున్నా, అమరావతి రైతులు మాత్రం ఆ శిబిరానికి నిరసనలు తెలియజేయకుండా ప్రజాస్వామ్య స్ఫూర్తి ప్రదర్శిస్తున్నారని తెలిపారు. కానీ, రాజ్యాంగంపై ప్రమాణంచేసి మంత్రి కారుమూరు నాగేశ్వరరావు తన నియోజకవర్గంలో అమరావతి రైతుల మహాపాదయాత్రపై పోలీసులను అడ్డం పెట్టుకుని పెయిడ్ ఆర్టిస్టులతో నిరసన కార్యక్రమాలు, దౌర్జన్యాలకు పాల్పడటం ప్రాథమిక హక్కుల్ని ధిక్కరించడమేనని పేర్కొన్నారు.

### పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్న మంత్రి అంబటి

మరో మంత్రి అంబటి రాంబాబు తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఒక్క ప్రాజెక్టూ పూర్తి కాలేదు, జగన్ రెడ్డి కుటుంబమే సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసిందంటూ పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. వారు జలయజ్ఞం పేరుతో ధన యజ్ఞం చేశారు తప్ప.. ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తిచేసి సాగు నీరు ఇవ్వలేదన్నారు. పులివెందులకు చంద్రబాబునాయుడే సాగునీరిచ్చారని తెలిపారు. పోలవరం పనుల్ని పరుగులు పెట్టించి 72శాతం పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. పట్టిసీమ పూర్తి చేసి సీమ జిల్లాలకు నీటి సరఫరా పెంచినట్లు గుర్తు చేశారు.

పురుషోత్తమ పట్నం ద్వారా ఉత్తరాంధ్ర సుజల స్రవంతిని పరుగులు పెట్టిం చారని, తోటపల్లి ప్రాజెక్టును పూర్తి చేసి 2015 సెప్టెం బరు 11న చంద్రబాబు జాతికి అంకితమిచ్చారని వివ రించారు. చంద్రబాబునాయుడి ఐదేళ్లపాలనలో సాగు నీటి రంగంపై రూ.64వేల కోట్లు ఖర్చుచేసి 26 ప్రాజెక్టులు పూర్తిచేసి, 32లక్షల ఎకరాలకు సాగునీరు ఇచ్చినట్లు తెలిపారు. ఉత్తరాంధ్రకు చంద్రబాబు ప్రభుత్వం రూ.1,571 కోట్లు ఖర్చు చేయగా, జగన్‌రెడ్డి మూడున్నరేళ్లలో రూ.490 కోట్లు మాత్రమే ఖర్చు చేసినట్లు జగన్‌రెడ్డి ప్రభుత్వమే ఒప్పుకోక తప్పలేదన్నారు. జగన్ రెడ్డి తండ్రి కృష్ణా నదిలో మిగులు జలాలపై ఏపీకి ఉన్న హక్కుల్ని దారాదత్తం చేశారని, జగన్ రెడ్డి కృష్ణా-గోదావరి నదీ జలాల్లో బచావత్ కమిషన్ ఏపీకి కల్పించిన ప్రత్యేక హక్కుల్ని దారాదత్తం చేశారని దుయ్యబట్టారు. ఈ వాస్తవాలను అంబటి రాంబాబు అరుపులు, అబద్ధాలు తారుమారు చేయలేవన్నారు. జగన్ రెడ్డి తప్పుడు ప్రచారాలు నమ్మి మరోసారి మోసపోవడానికి ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రజలు సిద్ధంగా లేరని పేర్కొన్నారు. మీకు బుద్ధి చెప్పేందుకు ప్రజలు ఎదురు చూస్తున్నారని హెచ్చరించారు. రాజధానిని మార్చే హక్కు జగన్ రెడ్డికి లేదని హైకోర్టు, సుప్రీంకోర్టు తీర్పులు స్పష్టం చేసినట్లు తెలిపారు. ఈ విషయం తెలిసి కూడా జగన్ రెడ్డి మూడు ముక్కల నాటకం ఆడించడం ప్రజల్ని మోసం చేయడం కాదా అని ప్రశ్నించారు. తన అవినీతిని, ప్రజా వ్యతిరేకత విధానాలను కప్పిపెట్టుకునేందుకు చేస్తున్నది కుట్ర కాదా అని అడిగారు. విశాఖపై ప్రేమ ఉంటే గత మూడున్నర సంవత్సరాలుగా అక్కడ జరుగుతున్న భూ అక్రమాలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని అచ్చెన్నాయుడు డిమాండ్ చేశారు.

### అమరావతి కడితే చంద్రబాబుకు పేరొస్తుందని ప్రాంతాల మధ్య చిచ్చు

అమరావతి కట్టే సత్తా లేక, కడితే చంద్రబాబుకు పేరొస్తుందనే కక్షతో మూడు ముక్కల ఆటతో ప్రాంతాల మధ్య చిచ్చు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శివరామకృష్ణన్ నివేదికను వక్రీకరిస్తున్నారని,నారాయణ కమిటీపై విమర్శలు చేస్తున్నారని, శివరామకృష్ణన్ కమిటీకి 52శాతం మంది విజయవాడ - గుంటూరు మధ్య రాజధాని ఏర్పాటుకు అంగీకారం తెలిపినట్లు వివరించారు. ఆ నివేదిక ప్రకారమే తెలుగుదేశం ప్రభుత్వం అమరావతిని రాజధానిగా ఎంపిక చేసినట్లు తెలిపారు. రాజధాని నిర్మాణానికి సంబంధించి విధి విధానాలు రూపొందించేందుకు ఏర్పాటు చేసిన నారాయణ కమిటీ గురించి కనీస అవగాహన లేకుండా మంత్రులు అడ్డగోలు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు.

## అమరావతికి మద్దతుగా 83 శాతం మంది ప్రజలు: హిందు సర్వే

రాజధానిగా అమరావతి నిర్మాణానికి మద్దతిస్తున్నట్లు అసెంబ్లీలో ఆమోదం తెలియజేయడం నిజం కాదా అని ప్రశ్నించారు. రాష్ట్రానికి మధ్యలో రాజధాని ఉండాలి, 30వేల ఎకరాలు ఉండాలని చెప్పిన జగన్‌రెడ్డి బుద్ధి ఇప్పుడు ఏమైందని అడిగారు. హిందూ పత్రిక చేపట్టిన సర్వేలో కూడా 83 శాతం మంది ప్రజలు అమరావతినే రాజధానిగా ఉంచాలని అభిప్రాయపడినట్లు గుర్తు చేశారు.

మూడున్నర సంవత్సరాలపాలనలో జగన్‌రెడ్డి చేసిన అభివృద్ధి ఏమీలేదన్నారు. రాజ్యాంగంపై ప్రమాణం చేసిన మంత్రులు, ఎమ్మెల్యేలతో రాజ్యాంగ స్ఫూర్తిని తుంగలో తొక్కుతున్నారన్నారు. మూడు రాజధానుల పేరుతో ఉత్తరాంధ్రపై అలవికాని ప్రేమ చూపిస్తున్న వైసీపీ నేతలు ఉత్తరాంధ్రకు చేసిన మేలు ఏంటో చెప్ప గలరా అని ప్రశ్నించారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ, రైల్వే జోన్, పెట్రోకెమికల్ కారిడార్, వెనుకబడిన జిల్లాల నిధుల కోసం రాజీనామా చేస్తే ప్రజలు హర్షిం చేవారని పేర్కొన్నారు. అలా కాకుండా ప్రజల మధ్య, ప్రాంతాల మధ్య చిచ్చు పెడుతూ రాజీనామాలు అంటే ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవాచేశారు. ప్రజాస్వామ్య బద్ధంగా, న్యాయస్థానాల అనుమతితో చేపట్టిన రైతుల పాదయాత్రను అధికారపార్టీ నేతలు అడ్డుకుంటూ రాజ్యాంగాన్ని అవమానిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.జగన్‌రెడ్డికి ప్రజాస్వామ్యంపై, న్యాయ స్థానాలపై గౌరవం ఉంటే రైతుల పాదయాత్రకు ఆటంకాలు కలిగిస్తున్న అధికారపార్టీ నేతలపై చర్యలు తీసుకోవాలని అచ్చెన్నాయుడు డిమాండ్ చేశారు.

# ఉత్తరాంధ్ర దోపిడీయే లక్ష్యంగా జగన్‌రెడ్డి కుట్ర రాజకీయాలు

- చంద్రబాబు విశాఖను ఆర్థిక రాజధానిని చేస్తే జగన్ క్రైమ్ రాజధాని చేశారు
- ఉత్తరాంధ్రలో దోపిడీపై ధర్మాన, బొత్స, తమ్మినేని జగన్‌ను నిలదీయాలి
- ఉత్తరాంధ్ర సాగునీటి ప్రాజెక్టులకు చంద్రబాబు ఖర్చుచేసింది రూ.1590 కోట్లు
- జగన్ మూడున్నరేళ్లలో ఖర్చే చేసింది రూ.490 కోట్లు
- టీడీపీ శాసన సభా పక్ష ఉపనేత నిమ్మల రామానాయుడు



**అభివృద్ధివికేంద్రీకరణే లక్ష్యంగా**

## చంద్రబాబు పాలనసాగింది

అభివృద్ధి వికేంద్రీకరణకు బీజం వేసిందే ఆయన. 2014-19 మధ్య రాష్ట్రంలోని 13 జిల్లాల్లో ఆయన చేసిన అభివృద్ధే అందుకు నిదర్శనం. ముఖ్యంగా అభివృద్ధికి అత్యంత ముఖ్యమైన సాగు, తాగునీటికి ఆయన ఎనలేని ప్రాధాన్యత ఇచ్చారు. 2014-19 మధ్యన ఆంధ్రప్రదేశ్‌లో సాగునీటి ప్రాజెక్ట్‌ల నిర్మాణం కోసం రూ.60వేల కోట్లు ఖర్చుపెట్టిన ట్టారు. ఆ క్రమంలో పులివెందులకు కూడా చంద్రబాబు నీళ్లిచ్చారని ఇప్పుడున్న సీఎంవో కార్యాల యమే చెప్పింది.

అమరావతి, అక్టోబరు 12(చైతన్యరథం): ఉత్తరాం ధ్ర దోపిడీయే లక్ష్యంగా జగన్‌రెడ్డి కుట్ర రాజకీయాలు సాగిస్తున్నాడని తెలుగుదేశం పొలిట్ బ్యూరో సభ్యులు, ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు మండిపడ్డారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన మాటలు యథాతథం గా... అమరావతి రైతులపై అక్కసుతోనే జగన్‌రెడ్డి మూడు రాజధానుల నాటకమాడు తున్నాడు. ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టి, ఆ ప్రాంత మంత్రులేమో కళ్లుండి చూడలేని గుడ్డివాళ్లలా ముఖ్యమంత్రి దుశ్చర్యలకు తాసుపలుకుతున్నారు. రాష్ట్రంలోని పరిణామాలు జగన్ జుగుప్సాకర పాలనకు దర్పణం పడుతున్నాయి. జగన్‌రెడ్డి 2014లోనే అమరావతిని స్వాగతించకుం డా, అప్పుడే 3 రాజధానులని చెబితే ఎక్కడుండే వాడు? చంద్రబాబు విశాఖను ఆర్థిక రాజధాని చేస్తే, జగన్‌రెడ్డి క్రైమ్ రాజధానిగా మార్చాడు. మాటతప్పి మడమతిప్పడం, మోసం, దగాచేయడం జగన్‌రెడ్డి పేటెంట్ రైట్స్. రీఆర్గనైజేషన్ యాక్ట్‌తో ఏర్పడిన రాజధానిని మార్చే అధికారం శాసనసభకు లేదని హైకోర్టు చెప్పినా జగన్‌రెడ్డి చెవికి ఎక్కదా? రాజు మారినప్పుడల్లా రాజధాని మార్చడం కుదరదని న్యాయస్థానం చెప్పినా వినరా? 2019కి ముందు అమరావతి అంగుళం కూడా కదలదని ప్రజల్ని నమ్మించిన జగన్‌రెడ్డి, అధికారం దక్కగానే వారిని దారుణంగా వంచించాడు. పదవీ వ్యామోహంతో ఆయన అడుగులకు మడుగులొత్తుతున్న మంత్రులు చివరికి రాజ్యాంగంపై చేసిన ప్రమాణాన్నికూడా విస్మరించి, పిచ్చిచేష్టలతో అమరావతి రైతుల్ని అవమానించడం సిగ్గుచేటు. కారుమూరి నాగేశ్వరరావుకి మంత్రి పదవిచ్చింది నల్లబెలూన్లు ఎగరేసి, ఫ్లెక్సీలు కట్టడానికా? కొట్టు సత్యనారాయణ కు ఉపముఖ్యమంత్రి పదవి కట్టబెట్టింది అమరావతి రైతుల్ని ఆడిపోసుకోవడానికా? రైతులకు రూ.700 కోట్ల ధాన్యం కొనుగోళ్ల తాలూకా బకాయిలు చెల్లించలేని మంత్రి కారుమూరి, అమరావతి రైతుల్ని అవమానిస్తాడా? వరి పండించే రైతునైన తనకే జగన్ ప్రభుత్వం 6,7నెలలు గడుస్తున్నా, చెల్లించాల్సిన రూ.4.11 లక్షలు చెల్లించలేదు. మే 21న తాను ధాన్యం అమ్మితే, ఇప్పటికీ ప్రభుత్వం డబ్బులివ్వలేదు. పశ్చిమగోదావరి జిల్లాలోని రైతులు 10 వేల ఎకరాల్లో పంటల సాగు వదిలేసి, క్రాప్ హాలిడే ఎందుకు ప్రకటించారో డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణకు తెలియదా? రైతుల కోసం తాను, తమ ప్రభుత్వం ఏం చేయాలనే దానిపై ఏనాడైన సత్యనారాయణ, జగన్‌రెడ్డితో చర్చించాడా?

### ధాన్యం బకాయిలు ఎప్పుడు చెల్లిస్తారు?

ధాన్యం బకాయిలు రైతులకు ఎప్పుడు చెల్లిస్తారని ఎప్పుడైనా కారుమూరి నాగేశ్వరరావు, జగన్‌రెడ్డిని ప్రశ్నించాడా? ప్రజల కోసం, రైతుల కోసం ఏమీ చేయడం చేతగాని మంత్రులు, ఉప ముఖ్యమంత్రులు అమరావతి రైతులకు వ్యతిరేకంగా బ్యానర్లు కట్టడం, బెలూన్లు ఎగరేయడం నిజంగా బాధాకరం.

ఆంధ్రప్రదేశ్ అప్పుల్లో శ్రీలంకను మించిపోతోందని, ఏపీ బీహార్ కంటే దారుణంగా తయారువుతోందని ప్రజలంతా ఇప్పటికే తీవ్రంగా ఆందోళన చెందుతుంటే, జగన్ రెడ్డేమో రాష్ట్రాన్ని అరాచకం వైపు నడుపుతున్నాడు. అరసవెల్లి రావడానికి అమరావతి రైతులెవరు అనే ప్రశ్నలు జగన్‌రెడ్డి కుట్ర రాజకీయాల్లో నుంచి పుట్టుకొచ్చినవే. జగన్‌రెడ్డి 2014కు ముందు అమరావతికి ఎందుకు వత్తాసుపలికాడు. 2019 ఎన్నికలకు ముందు రాజధానిగా అమరావతే ఉంటుందని, అంగుళం కూడా కదలదని చెప్పింది నిజం కాదా? వైసీపీ మేనిఫెస్టో కమిటీ ఛైర్మన్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు సహా వైసీపీ నేతలంతా పోటీపడి మరీ, అమరావతి ఎక్కడికి పోదని ప్రజల్ని నమ్మించింది వాస్తవం కాదా?

## ఉత్తరాంధ్రకు రూ.1591 కోట్లు ఖర్చు చేసిన చంద్రబాబు

ఉత్తరాంధ్రపై ముఖ్యమంత్రికి, ఆ ప్రాంత వైసీపీ నేతలు, మంత్రులకు మాటల్లోనే ప్రేమ ఉంది తప్ప, చేతల్లో కాదు. 2004-14 మధ్య పదేళ్లలో ఉత్తరాంధ్ర ప్రాంత సాగునీటిప్రాజెక్ట్‌లకు రూ.1531 కోట్లు ఖర్చు పెడితే, 2014-19 మధ్య టీడీపీ హయాంలో కేవలం 5 ఏళ్లలో రూ.1591 కోట్లు ఖర్చు పెట్టారని ముఖ్య మంత్రి కార్యాలయ వర్గాలే చెప్పాయి. రాజశేఖర్‌రెడ్డి పాలనలో కంటే చంద్రబాబు పాలనలోనే ఉత్తరాంధ్ర సాగునీటి రంగానికి ఎక్కువ ఖర్చుపెట్టారని తేలి పోయింది. అదేవిధంగా 5 ఏళ్లలో చంద్రబాబు ప్రభు త్వం రూ.1591 కోట్లు ఖర్చుపెడితే, జగన్మోహన్‌రెడ్డి ఈ మూడున్నరేళ్లలో కేవలం తూతూ మంత్రంగా రూ.490 కోట్లతో సరిపెట్టాడు. ఆ నిధులు కూడా గతంలో పనులు చేసిన వారికి చెల్లించినవే. వంశధార ప్రాజెక్ట్ రెండోదశ, రెండోభాగానికి రాజశేఖర్ రెడ్డి, కిరణ్ కుమార్‌రెడ్డిల పదవీ కాలంలో (2004-14) పదేళ్లలో రూ.743 కోట్లు ఖర్చు పెడితే, 2014-19 మధ్యన రూ.878 కోట్లు వెచ్చించారు. జగన్ రెడ్డి మూడేళ్ల పాలనలో ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఇచ్చిన నిధులు సున్నా. ఆఖరికి తుఫాన్ పరిహారం సొమ్మును కూడా ఎగ్గొట్టారు. పేరులో ధర్మం ఉంచుకున్న ధర్మాన, బొత్స సత్యనారాయణ, తమ్మినేని సీతారామ్ లు నిలదీయాల్సింది జగన్‌రెడ్డిని, అమరావతి రైతుల్ని కాదు. శ్రీకాకుళం జిల్లా తాగునీటి కష్టాలను తీర్చడానికి చంద్రబాబునాయుడు వంశధార-నాగావళి అనుసంధాన ప్రక్రియ ప్రారంభిస్తే, ఆ పనులు జగన్‌రెడ్డి వచ్చాక ఎక్కడివక్కడే నిలిచిపోయాయి. 2019కి ముం దు 90శాతం పూర్తయిన 5 ఉత్తరాంధ్ర సాగునీటి ప్రాజెక్టులను జగన్ ఇప్పటికీ ఎందుకు పూర్తిచేయ లేదు? ప్రాధాన్యం క్రమంలో 2020నాటికి ఆప్రాజెక్ట్ లను పూర్తిచేస్తానని గతంలో జగన్‌రెడ్డి ప్రగల్భాలు పలికాడు. ఉత్తరాంధ్ర సాగునీటిప్రాజెక్ట్‌లకు నిధులు ఇవ్వకపోవడంపై, అక్కడి భూముల లూటీపై బొత్స, ధర్మాన, ఆ ప్రాంతమంత్రులు జగన్‌రెడ్డిని ఎందుకు నిలదీయరు? విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను అడ్డు కోలేని, రైల్వేజోన్ సాధించలేని జగన్‌రెడ్డి అసమర్థతను బొత్స, ధర్మాన, తమ్మినేని, ఇతర నేతలు ప్రశ్నించాలని డిమాండ్ చేస్తున్నాం. రూ.25 వేలకోట్ల రుణం కోసం ఉత్తరాంధ్రలోని భూముల్నిఎందుకు ముఖ్యమంత్రి తా కట్టు పెట్టాడో ఆ ప్రాంత మంత్రులు ముఖ్యమంత్రిని నిలదీయాలి. చంద్రబాబు విశాఖను ఆర్థిక రాజధాని ఓగా మార్చితే, జగన్‌రెడ్డి క్రైమ్ కేపిటల్‌గా మార్చాడు. భవిష్యత్ తరాలకు ఆ ప్రాంతంలో ఆస్తులు లేకుండా చేస్తున్న జగన్‌రెడ్డిని వదిలేసి, టీడీపీపై, చంద్రబాబు పై విమర్శలు చేస్తున్నవారంతా ముమ్మాటికీ చేతగాని వారేనని రామానాయుడు స్పష్టం చేశారు.

# జగన్‌రెడ్డికి అధికారం ఇచ్చింది భూదోపిడీ కోసమా?

- ఏ2 కుమార్తె, అల్లుడి కంపెనీకి వందల కోట్ల ఆస్తులు ఎలా వచ్చాయి?
- విశాఖ వేదికగా జరిగిన దోపిడీపై సీబీఐ విచారణ కోరే దమ్ముందా?
- మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్



అమరావతి, అక్టోబరు 12(చైతన్యరథం): జగన్‌రెడ్డి సహాయ సహకారాలతో విశాఖ వేదికగా సాగించిన భూదోపిడీ, ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్తుల లూటీపై సీబీఐ విచారణ కోరే దమ్ము, ధైర్యం ఏ2 విజయసాయిరెడ్డికి ఉందా అని టీడీపీ సీనియర్ నేత, మాజీ శాసన సభ్యులు ధూళిపాళ్ల నరేంద్రకుమార్ ప్రశ్నించారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన మాటలు యథాతథంగా..కేవలం మూడున్నరేళ్లలోనే తన కుమార్తె, అల్లుడి కంపెనీకి వేల కోట్ల విలువైన ప్రాజెక్ట్‌లు, వందల కోట్ల భూములు ఎలా వచ్చాయో ఏ2 చెప్పాలి. ఎగ్జిక్యూటివ్ కేపిటల్ ముసుగులో విజయసాయి, ఆయన పరివారం విశాఖలో భారీ భూదోపిడీకి తెరలేపారు. మహా నగరం సాక్షిగా వైసీపీ ప్రభుత్వం సాగించిన భూ అక్రమాలు కోకొల్లలు. పంచ గ్రామాల క్రమబద్ధీకరణ, భోగాపురం ఎయిర్‌పోర్ట్, అనకాపల్లి భూములు, స్వచ్ఛంద సంస్థ ప్రేమసమాజం భూములు వేటినీ వదల్లేదు. ఆఖరికి సీబీసీఎస్‌ఈ చర్చిభూములు సహా ఎక్కడ అవకాశం అంటే అక్కడ జగన్‌రెడ్డి నేతృత్వంలో సాగర నగరం సాక్షిగా మహా భూదోపిడీ సాగించారు. టీడీపీ ప్రభుత్వం విశాఖ భూములు కాపాడటానికి కృషిచేసిందని విజయసాయే చెప్పారు. వందల కోట్ల విలువైన దసపల్లా భూములు కొట్టేయడం కోసమే ఉమేశ్, గోపీనాథ్‌రెడ్డిల అష్యూర్ డెవలపర్స్ సంస్థ పుట్టు కొచ్చింది. భూ యజమానులుగా ఉన్నవారి మెడపై కత్తిపెట్టి మరీఒప్పందాలు చేసుకున్నది నిజం కాదా?

విజయసాయిరెడ్డి కుమార్తె అల్లుడికి చెందిన అవ్యాన్ రియల్టర్స్ ద్వారా అష్యూర్ డెవలపర్స్‌కు డబ్బు చేరింది. గొలుసు కట్టు పద్ధతిలో ప్రభుత్వ సహకారంతోనే విశాఖలో మహా భూదోపిడీ సాగింది. అభివృద్ధి పేరుతో 70శాతం భూమి డెవలపర్స్‌కు, 30శాతం భూమి యజమానులకు కేటాయించడం మాయాజాలం కాదా? భూయజమానులకు 30శాతం, అభివృద్ధి చేసేవారికి 70 శాతమనేది దేశంలోనే పెద్ద వింత. అలాంటి వింతలు ఏపీలోనే జరుగుతాయి. సుప్రీం కోర్టు తీర్పు వచ్చినా చంద్రబాబు హయాంలో విశాఖనగరంలోని భూములు నిషేధిత జాబితాలోనే ఉన్నాయని స్వయంగా విజయసాయిరెడ్డి చెప్పారు.

గతంలోదసపల్లా భూములకు సంబంధించి దొంగ దీక్షలుచేసి, పసలేని ఆరోపణలు చేసిన గుడివాడ అమర్నాథ్, నేడు మంత్రిగా ఉండి కూడా సదరు భూముల స్వాహాతోపాటు విశాఖ భూదోపిడీపై ఎందుకు నోరెత్తడు? తమపార్టీ ఎంపీ విజయసాయిరెడ్డి,అయన కుమార్తె,అల్లుడు భూములుకాజేస్తున్నారనే అమర్నాథ్ మాట్లాడటం లేదా? ఉత్తరాంధ్ర బీసీలపై జగన్‌రెడ్డికి ప్రేమే ఉంటే,అ ప్రాంతానికి విజయసాయిరెడ్డి, వై.వీ.సుబ్బారెడ్లను ఎందుకు ఇన్‌ఛార్జ్‌లుగా నియమించాడు?

## బీసీలు ఎక్కువ ఉన్న చోట రెడ్డి ఇన్‌చార్జి ఏమిటీ?

ఉత్తరాంధ్రలో బీసీలు ఎక్కువ ఉంటే, ఆ ప్రాంత ఇన్‌ఛార్జ్‌గా విజయసాయిరెడ్డిని ఎందుకు నియమించారు? తరువాత ఆయన స్థానంలో వై.వీ.సుబ్బారెడ్డి ఎందుకు వచ్చాడు? కేవలం బీసీల ముసుగులో జగన్‌రెడ్డి అయనప్రభుత్వం ఉత్తరాంధ్రపై కపటప్రేమచూపుతోంది. ఉత్తరాంధ్రలోని ఖనిజసంపద, భూదోపిడీ కోసమే జగన్‌రెడ్డి ఆ ప్రాంతంపై ఎక్కడలేని ప్రేమ ఒలకబోస్తున్నారు. భూములు కొట్టేయడానికి, కొట్టేసిన వాటిని కాపాడటానికే జగన్‌రెడ్డి బీసీలను ఉత్తరాంధ్ర నేతలుగా నియమించలేదు. కుల అహంకారం, అధికారమదాన్ని ఒళ్లంతా నింపుకున్న జగన్‌రెడ్డి టీడీపీపై, మీడియా సంస్థలపై అర్థంపర్థంలేని ఆరోపణలుచేస్తున్నాడు. టీడీపీలో చెప్పుకోవడానికి ఎర్రంనాయుడు, కళావెంకట్రావు,ప్రతిభాభారతి లాంటి వారు ఉన్నారు.

కూతురు,అల్లుడిని వెనకేసుకొస్తున్న విజయసాయి, అరబిందోసంస్థ గిల్లుడు గురించి చెప్పడేం? తన అల్లుడి కంపెనీ 20ఏళ్ల నుంచి ఉందనివారు తప్పు చేయరని బుకాయిస్తున్న విజయసాయిరెడ్డి, జగన్‌రెడ్డి అధికారంలోకి రాకముందు, వచ్చాక సదరు కంపెనీ పరిస్థితేమిటో చెప్పాలి. జగన్‌రెడ్డి ముఖ్యమంత్రయ్యాకే సదరు కంపెనీకి ఎన్ని ప్రాజెక్ట్‌లు వచ్చాయో విజయసాయి చెప్పాలి. అరబిందో కంపెనీకి కాకినాడ గేట్ వే పోర్ట్‌లో 74 శాతం వాటా, ప్రపంచ విఖ్యాతి గాంచిన జీఎంఆర్ సంస్థ కంటే ఎక్కువగా ఎస్ ఈజెడ్ లో 99 శాతం వాటా అరబిందోకు దక్కింది నిజం కాదా? జీఎంఆర్ కంపెనీ చేయలేనిది అరబిందో చేయగలుగుతుందా? చమురుశుద్ధికి సంబంధించి ప్రత్యేకంగా ఒక పోర్ట్ తయారు చేయాలన్న లక్ష్యంతో జీఎంఆర్ ముందుకువస్తే, దాన్ని కాదని కాకినాడ ఎస్‌ఈజెడ్ లో అరబిందోకు అగ్రవాటా ఎలా దక్కింది? పోలవరం నిర్మాణానికి పనికిరాదన్న నవయుగ సంస్థతో కలిసి అరబిందో సంస్థ రామాయపట్నం పోర్టుపనులు దక్కించుకోలేదా? ఫార్మా సంస్థ అరబిందోకు ఎస్‌ఈజెడ్‌లు, పోర్టులు అభివృద్ధిచేసే అర్హతఉందా? దేశంలోనే అత్యుత్తమ కంపెనీ అయిన జీఎంఆర్ కంటే అరబిందో సమర్థవంతమైన కంపెనీనా? 108-104 అంబులెన్స్‌ల నిర్వహిస్తున్న బీ.వీ.జీ.సంస్థను బెదిరించి, వారి కాలపరిమితిని రద్దుచేసి మరీ అరబిందోకు ఎలా అప్పగించారో విజయసాయిరెడ్డి చెప్పాలి. కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన బల్క్ డ్రగ్ పార్క్ కూడా అరబిందో సంస్థకే వస్తుందంటున్నారు.

## కుటుంబ సంస్థలకే జగన్‌రెడ్డి, విజయసాయిరెడ్డిల ప్రాధాన్యత


ఎలా చూసినా, తాము తమ కుటుంబ సంస్థలు తప్ప, ఇంకేవీ రాష్ట్రంలో ఉండకూడదన్నదే జగన్‌రెడ్డి, విజయసాయిరెడ్డిల ఆలోచన. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో కీలక వ్యక్తిగా ఉన్న విజయసాయిరెడ్డి బంధువు శరత్ చంద్రారెడ్డి సంగతేంటి? ఢిల్లీలో కాళ్లు పట్టుకోవడం.. రాష్ట్రంలో కాలర్ ఎగరేయడం విజయసాయికి బాగా తెలిసిన విద్య. అమరావతి ప్రాంతంలో ఫలానా కులం చేతిలో భూములున్నాయని సిగ్గులేకుండా మాట్లాడిన విజయసాయిరెడ్డి, జగన్‌రెడ్డికి అధికారం ఇచ్చింది దోపిడీ కోసమో.. ప్రజల కోసమో చెప్పాలి. అరబిందో సంస్థ షేర్ రూ.500లకు దిగజారితే, ఏపీ ప్రభుత్వం నుంచి దోచుకున్న ఆస్తులు, భూములు బ్రహ్మాండంగా పెరిగాయి. తనకు రెండు బెడ్ రూమ్‌ల ఇల్లు, ఒక ప్లాట్ తప్పఏమీలేదన్న విజయసాయి, రూ.1000 కోట్లతో ఒక పత్రిక, ఛానెల్ ఎలా పెడతాడో చెప్పాలి. తన దోపిడీని ఎత్తిచూపేవారిని బెదిరిస్తూ,బుకాయిస్తూ విజయసాయిరెడ్డి ఎంతకాలం తప్పించుకుంటారు. దోపిడీ సొమ్ముతో ఛానెల్,పత్రిక పెట్టిన జగన్‌రెడ్డి ఏం సాధించాడు? విజయసాయి ఏం ఊడబెరుకుతాడని ధూళిపాళ్ల ప్రశ్నించారు.

# వివేకా హత్యకేసులో ఎంపి అవినాష్ అరెస్టు తప్పదు!

**దస్తగిరి వాంగ్మూలంతో జగన్ ప్రమేయంపై అనుమానాలు**

**ఎమ్మెల్సీ బి.టెక్ రవి సంచలన వ్యాఖ్యలు**

కడప (చైతన్యరథం), అక్టోబర్ 12: వివేకా హత్య కేసులో ఎంపీ అవినాష్ త్వరలో అరెస్ట్ కాక తప్పదని టిడిపి ఎమ్మెల్సీ బి.టెక్ రవి సంచలన వ్యాఖ్యలు చేశారు. కడపలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అప్రూవర్గామ మారిన దస్తగిరి ప్రాణభయంతో ఇబ్బంది పడుతున్నారని అన్నారు. దస్తగిరికి రక్షణ కల్పించాల్సిన బాధ్యత సీఎం జగన్దేనని తెలిపారు. తనకు ఏమైనా జరిగితే సీఎం బాధ్యత వహించాలన్న దస్తగిరి ఆరోపణలను చూస్తే సీఎం జగన్ పాత్ర ఉందని అనుమానం కలుగుతోందన్నారు. వివేకా హత్య వెనుక ఎవరున్నారనే విషయం పులివెందుల ప్రజలకు తెలుసు, జైల్లో ఉన్న నిందితులకు బెయిల్ వచ్చే పరిస్థితి



లేదని అన్నారు.వివేకా హత్య కేసులో ఇటీవల సీబీఐకి షర్మిల ఇచ్చిన వాంగ్మూలం సునీతకు అను కూలంగా ఉన్నట్లు తెలుస్తోంది. దస్తగిరి వాంగ్మూలంలో పేర్కొన్న నేతల ప్రమేయాన్ని షర్మిల సీబీఐకి స్టేట్మెంట్ ఇచ్చినట్లు సమాచారం ఉందని టీడీపీ బీటెక్ రవి పేర్కొన్నారు.

# ఉత్తరాంధ్ర అభివృద్ధి అంటే వైసీపీ మంత్రుల అభివృద్ధి కాదు

- టెన్త్ చదివిన ధర్మానకు శ్రీకృష్ణకమిటీ నివేదిక ఏం అర్థమవుతుంది?
- ఉత్తరాంధ్రను అభివృద్ధిచేసిన చంద్రబాబు
- రియల్ ఎస్టేట్‌కు తెరలేపిన బొత్స, ధర్మాన, తమ్మినేని సీతారామ్
- రూ.100 కోట్ల విలువైన 2 ఎకరాల ప్రభుత్వభూమి కాజేసి ధర్మాన
- 3 దశాబ్దాలుగా ధర్మాన, బొత్స ఉత్తరాంధ్రకు ఏం చేశారు?
- మాజీ ఎమ్మెల్యే కూన రవికుమార్



అమరావతి, అక్టోబరు 12(చైతన్యరథం): ఉత్తరాంధ్ర అభివృద్ధి అంటే వైసీపీ మంత్రులు బొత్స సత్యనారాయణ, ధర్మాన ప్రసాదరావు, స్పీకర్ తమ్మినేని సీతారామ్‌ల అభివృద్ధి కాదని మాజీ ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన మాటలు యథాతథంగా... ఉత్తరాంధ్ర మంత్రులమని చెప్పుకుంటున్నవారంతా, ఆ ప్రాంతంలో విజయసాయిరెడ్డి చేస్తున్న భూకబ్జాలతో పోటీ పడలేకపోతున్నారు. ప్రభుత్వంలో ఉండి కూడా తమకేమీ దక్కడంలేదన్న నిరాశా నిస్పృహలతో టీడీపీపై, చంద్రబాబుపై విషం చిమ్ముతున్నారు. ధర్మాన మూడు రాజధానుల పేరుతో తన నిస్సహాయతను మీడియా ముందు వెళ్లగక్కుతున్నాడు. ధర్మాన కుటుంబం 33 ఏళ్ల నుంచి ఉత్తరాంధ్రలో రాజకీయాలు వెలగబెడుతోంది. ఇన్నేళ్లలో ఆ కుటుంబం ఆ ప్రాంతానికి ఏం చేసిందయ్యా అంటే సమాధానం శూన్యం.తమ్మినేని సీతారాం టీడీపీ ప్రారంభమైనప్పటి నుంచి నేటివరకు రాజకీయాల్లో ఉన్నాడు. కోలగట్ల వీరభద్రస్వామి, కరణం ధర్మశ్రీలు 18 ఏళ్ల నుంచి ఉన్నారు. ఏళ్ల తరబడి రాజకీయాల్లో ఉండి కూడా ఉత్తరాంధ్ర అభివృద్ధిచెందలేదు అంటున్నారంటే ఇన్నేళ్ల నుంచి వారంతా గడ్డి పీకారా? తమ్మినేని సీతారామ్ మంత్రిగా ఉన్నప్పుడు ఉత్తరాంధ్రలో సాగునీటిప్రాజెక్టులు గుర్తురాలేదా? శ్రీకాకుళం జిల్లా అభివృద్ధి కనిపించలేదా? ధర్మాన, బొత్స, తమ్మినేని, ఇతర వైసీపీ ఉత్తరాంధ్ర నేతలు, వారి కుటుంబాలు అభివృద్ధిచెందితే, ఆ ప్రాంతం మాత్రం ఎందుకు వెనుకబడింది? 5 ఏళ్లలో ఉత్తరాంధ్రకు చంద్రబాబు చేయలేనిదేంటి? మూడేళ్లలో జగన్‌రెడ్డి పొడిచిందేమిటి ధర్మానా?

## సాగునీటి ప్రాజెక్టులకు చంద్రబాబు చేసిన ఖర్చు రూ.68,293 కోట్లు

చంద్రబాబు నాయుడు 5 ఏళ్ల పాలనలో సాగునీటి ప్రాజెక్టుల కోసం రూ.68,293 కోట్లు ఖర్చుపెట్టారు. 62 ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టి, వాటిలో 23 ప్రాజెక్టుల్ని పూర్తిచేసి, 32లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరించారు. చంద్రబాబు 2014–19 మధ్యన రూ.1571 కోట్లతో ఉత్తరాంధ్రలో 69వేల ఎకరాలకు సాగునీరు అందించారు. రూ.900 కోట్లు ఖర్చుపెట్టి, వంశధార ప్రాజెక్ట్ ను చంద్రబాబు 92 శాతం పూర్తిచేస్తే, జగన్‌రెడ్డి తన మూడేళ్ల పాలనలో మిగిలిన 8 శాతం పూర్తి చేయలేకపోయాడు. రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, ఉత్తరాంధ్ర సాగునీటి ప్రాజెక్టుల కోసం కేవలం తూతూమంత్రంగా రూ.100కోట్లుమాత్రమే ఖర్చుపెట్టాడు. జగన్‌రెడ్డి ప్రభుత్వం ఉత్తరాంధ్ర సాగునీటి ప్రాజెక్టులకు ఎంత ఖర్చుపెట్టిందో ఏపీ ఇరిగేషన్ అధికారి నారాయణరెడ్డే చెప్పాడు కదా! మీ ప్రభుత్వంలోని అధికారే మీ డొల్లతనాన్ని, అసమర్థతను బయటపెటినా కూడా సిగ్గులేకండా మాట్లాడితే ఎలా? ఉత్తరాంధ్ర కేంద్రంగా రియల్ ఎస్టేట్ వ్యాపారానికి తెరలేపిందే బొత్స, ధర్మాన, తమ్మినేని సీతారామ్‌లు. ధర్మాన ప్రసాదరావు గతంలో మంత్రిగా ఉన్నప్పుడు శ్రీకాకుళం నడిబొడ్డున ఉన్న రూ.100కోట్ల విలువైన 2 ఎకరాల ప్రభుత్వ భూమిని కాజేయలేదా? విశాఖను రాజధాని చేస్తున్నా మని చెప్పి, ధర్మాన అతని కుటుంబం ఇప్పటికే రూ.2 వేల కోట్ల రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసింది నిజం కాదా?

## టెన్త్, ఇంటర్ చదివిన ధర్మాన, తమ్మినేనిలకు శ్రీకృష్ణకమిటీ నివేదిక అర్థమవుతుందా?

శ్రీకృష్ణ కమిటీ ఏంచెప్పిందో ధర్మానకు తెలియదా? రోజుకో పార్టీ మార్చమని, ఊసరవెల్లిలా రంగులు మార్చమని అంబేద్కర్ రాజ్యాంగం ధర్మానకు చెప్పిందా? పదో తరగతి చదివిన ధర్మానకు, ఇంటర్ చదివిన తమ్మినేనికి నివేదికలో ఏముందో ఎలా తెలుస్తుంది? వారు మరలా నిక్కర్లు వేసుకొని స్కూల్ కు వెళ్లి, ఇంగ్లీష్ నేర్చుకుంటే మంచిది. విశాఖ సహా ఉత్తరాంధ్రలో ఎలాంటి అభివృద్ధి చేయాలని శ్రీకృష్ణకమిటీ సూచించిందో అప్పుడైనా వారికి అర్థమవుతుంది.

## శ్రీకృష్ణ కమిటీ చెప్పిన ప్రకారమే ఉత్తరాంధ్రను అభివృద్ధిచేసిన చంద్రబాబు

విశాఖ నగరం చుట్టుపక్కల ప్రాంతాలు పరిశ్రమలు, పోర్టుల అభివృద్ధి, మత్స్య పరిశ్రమలకు అనుకూలమని శ్రీకృష్ణకమిటీ చెప్పలేదా? ప్రభుత్వ కార్యాలయాలు పెట్టినంతమాత్రాన విశాఖ ప్రాంత ప్రజలకు ఉపాధి కలగదని చెప్పలేదా? సదరు కమిటీ సూచనల ప్రకారమే శ్రీకాకుళంలో ట్రిపుల్ ఐటీ, భావనపాడు పోర్టు,వంశధార–బహుదా, వంశధార–నాగావళి నదుల అనుసంధానం, విజయనగరంలో గిరిజన విశ్వవిద్యాలయం, సంగీతఅకాడమీ, హార్టికల్చర్ కళాశాల, భోగాపురం గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయానికి 2,700 ఎకరాల భూసేకరణ చేస్తే, జగన్‌రెడ్డి వచ్చాక ఉత్తరాంధ్ర అభివృద్ధితో తనకేంపని అంటూ దానిలో 1800 ఎకరాలు జీఎంఆర్ సంస్థకు కట్టబెట్టి, మిగిలిన భూమిని తనకింద ఎందుకు ఉంచుకున్నాడో చెప్పాలి. రైతుల దగ్గర కొన్నభూములు ఎవరికి దోచిపెట్టడానికి ముఖ్యమంత్రి తనవద్దఉంచుకున్నాడు? ఎయిర్ పోర్ట్ భూములపై బొత్స, ధర్మాన, డమాబుస్సుల సీతారామ్ ఏం సమాధానం చెబుతారు? మీ స్వార్థం కోసం ఉత్తరాంధ్ర యువత, రైతుల్ని ఎన్నాళ్లు మోసగిస్తారు? హై డెవలప్‌మెంట్‌లో కృష్ణా జిల్లా, మోర్ డెవలప్‌మెంట్‌లో గుంటూరు జిల్లా ఉందని శ్రీకృష్ణ కమిటీ చెప్పలేదా? భూముల లభ్యతతో పాటు, నీటివనరులు కృష్ణా, గుంటూరు జిల్లాల్లో పుష్కలంగా ఉన్నాయని కమిటీ నివేదికలో పేర్కొంది. గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో భూకంపాల తీవ్రత చాలా తక్కువగా ఉందని, అలానే తుఫాన్లు, వరదల తాకిడికి ఆ రెండు జిల్లాలు దూరమని చెప్పలేదా? శ్రీకృష్ణకమిటీ ఎక్కడా కూడా విశాఖలో రాజధాని పెట్టాలని చెప్పలేదు.

ధర్మాన,బొత్స,డమాబుస్సుల సీతారామ్ కంటే ఉత్తరాంధ్ర ప్రజలుఎంతో తెలివిగలవారు.ధమా బుస్సుల సీతారామ్, సీదిరి అప్పలరాజు, బొత్సలకు నిజంగా ఉత్తరాంధ్రపై ప్రేమాభి మానాలు ఉంటే, జగన్‌రెడ్డిని ఒప్పించి రాజధానిని విశాఖలో కాకుండా విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో ఏర్పాటు చేయించాలని డిమాండ్ చేస్తున్నాం.

## విశాఖకు అనేక సంస్థలను తీసుకొచ్చిన చంద్రబాబు

విశాఖపట్నంలో ఐ.ఐ.ఎమ్, పెట్రోలియం ఎనర్జీ యూనివర్సిటీ, మెడ్ టెక్ జోన్, లులూగ్రూప్, అదానీ డేటాసెంటర్, ఫ్రాంక్లిన్ టెంపుల్టన్, మిలీనియం ఐటీ టవర్స్‌తో పాటు అనేక గొప్పపరిశ్రమలు, ఐటీ సంస్థలు తీసుకొచ్చాం. మూడుసార్లు సీఐఐ సదస్సులు నిర్వహించాం. జగన్‌రెడ్డి అధికారంలోకి రాగానే విశాఖలోని లులూగ్రూప్, ఫ్రాంక్లిన్ టెంపుల్టన్ సంస్థలను, ఫిన్‌టెక్ వ్యాలీలోని కంపెనీలను ఎందుకు వెళ్లగొట్టాడు? శ్రీకృష్ణ కమిటీ నివేదిక ప్రకారం జగన్ రెడ్డి తన మూడేళ్ల పాలనలో ఉత్తరాంధ్రకు ఒక్క పరిశ్రమైనా తెచ్చాడా?సొంత నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయలేని సీదిరి అప్పలరాజుకి చంద్రబాబు పేరెత్తే అర్హత కూడా లేదు. చంద్రబాబు కల్పించిన ఫీజు రీయింబర్స్‌మెంట్ తోనే అప్పలరాజు తన చదువు పూర్తిచేసుకున్నాడు. ఉట్టికెగరలేనమ్మ స్వర్గానికి ఎగురుతానన్నట్లుగా మంత్రి సీదిరి వ్యాఖ్యలు ఉన్నాయి.తోటపల్లి బ్యారేజ్ కోసం జగన్‌రెడ్డి ప్రభుత్వం రూపాయి ఖర్చుపెట్టలేదు. టీడీపీ ప్రభుత్వం రూ.602కోట్లు ఖర్చుపెట్టింది. జంఝావతి రిజర్వాయర్ పూర్తి చేయడానికి రూ.83 కోట్లు టీడీపీ ప్రభుత్వం ఖర్చు పెట్టింది. వట్టిగడ్డ రిజర్వాయర్ నిర్మాణం కోసం జగన్ ప్రభుత్వం రూపాయైనా ఖర్చు చేసిందా? ఉత్తరాంధ్ర సుజల స్రవంతి, నారాయణపురం రిజర్వాయర్ల సంగతేంటి?ఉద్దానం ప్రాంతంలోని కిడ్నీ వ్యాధిగ్రస్తుల కోసం చంద్రబాబు 60 డయాలసిస్ కేంద్రాలు నెలకొల్పారు. ఆనాడు పలాస కేంద్రంగా ఉద్దానం ప్రాంతంలో రూ.100కోట్లతో టీడీపీ ప్రభుత్వం డయాలసిస్ రీసెర్చి కేంద్రాన్ని ప్రారంభించింది. జగన్‌రెడ్డి వచ్చాక దాని పనులు ఏమయ్యాయి? ఉత్తరాంధ్రలో ఈ మూడేళ్లలో జగన్ ప్రభుత్వం ఏ ఒక్క ప్రాజెక్ట్‌కైనా రూపాయి ఖర్చుపెట్టిందని ఆ ప్రాంతం గురించి చొక్కాలు చించుకుంటున్న వైసీపీ నేతలు చెప్పగలరా? తమ దోపిడీకి ఉత్తరాంధ్ర మహాగనిలా దొరికిందని సంబరపడుతున్న ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి, విజయసాయిరెడ్డి,ఆప్రాంత మంత్రులకు ప్రజలే త్వరలో కర్రు కాల్చి వాతపెడతారని రవికుమార్ హెచ్చరించారు.

# ధాన్యం కొనుగోళ్లలో రూ.200 కోట్ల కుంభకోణం

- నెల్లూరు పౌర సరఫరాల శాఖలో రూ.50 కోట్ల దోపిడీ
- సమీక్షలో నోరుమెదపని సీఎం జగన్ రెడ్డి
- ధాన్యం పందికొక్కులు ఎవరో తేల్చాలి
- టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరాం



అమరావతి, అక్టోబరు 12(చైతన్యరథం): ధాన్యం కొనుగోళ్లలో రూ.200 కోట్ల కుంభకోణం జరిగితే, ఆ ధాన్యం కొనుగోళ్లపై జరిగిన సమీక్షలో సీఎం జగన్ రెడ్డి నోరు ఎందుకు మెదపలేదని తెలుగుదేశంపార్టీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరాం ప్రశ్నించారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాల యం ఎన్టీఆర్ భవన్‌లో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన మాటలు యథాతథంగా... 2021-22 రబీ ధాన్యం కొనుగోళ్ల కు సంబంధించి రూ.150 కోట్ల వరకు నిధుల దుర్వి నియోగం జరిగిందని స్వయంగా సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ ఎండీ వీర పాండ్యన్ ధృవీకరించారు. ఆర్బీకేల గురించి, ధాన్యం కొనుగోళ్లలో పారదర్శకత గురించి గొప్పలు చెప్పుకునే జగన్‌రెడ్డి ధాన్యం కొనుగోళ్ల కుంభకోణంపై సమాధానం చెప్పాలి. ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి 2,800 ఫేక్ అకౌంట్‌లు సృష్టించి రూ.150కోట్ల నిధుల దుర్వినియోగం జరిగినట్లు వీరపాండ్యన్ ధృవీకరించారు. జులై 19, 2022న వీరపాండ్యన్ జిల్లా కలెక్టర్లకు రాసిన లేఖలో ఆసొమ్మును రికవరీ చేయాలని కూడా ఆదేశించారు. జగన్‌రెడ్డి మొట్టమొదటగా ఈ ధాన్యం కుంభకోణంపై సమీక్ష చేయాలి. సమీక్షలో ధాన్యం కుంభకోణంపై వీర పాండన్యను ప్రశ్నించారా? ఆ అధికారి ఏం సమాధానం చెప్పారు? రబీ ధాన్యం కొనుగోళ్ల కుంభకోణానికి అదనంగా నెల్లూరు పౌరసరఫరాల శాఖలోనూ రూ.50 కోట్ల వరకు దోపిడీ చేశారని సాక్షితో పాటు ఇతర పత్రికల్లో కథనాలు వచ్చాయి. ధాన్యం పందికొక్కులు ఎవరో తేల్చకుండా, రూ.200కోట్ల లెక్క తేల్చకుండా ఏవోవో గొప్పలు చెప్పుకుంటున్నారు. జగన్‌రెడ్డి ప్రజలెవరూ నమ్మే పరిస్థితి లేదు.

### ధాన్యం పందికొక్కులు ఎవరో తేల్చాలి

తణుకులో రైతుల పాదయాత్రపై దౌర్జన్యానికి దిగి న మంత్రి కారుమూరి నాగేశ్వరరావు ముందు తన శాఖలో ధాన్యం పందికొక్కులు ఎవరోతేల్చాలి. ధాన్యం కుంభకోణంపై మంత్రి ఏంసమాధానం చెబుతారు? అవినీతి పరులను కట్టడిచేయడం కోసం 14400 అంటూ ఏసీబీ మొబైల్ వ్యాన్ యాప్ ఏం విజయవంతం అయింది? రూ.200 కోట్ల అవినీతి కళ్లకు కనపడు తుంటే మీ ఏసీబీ ఏం చేస్తోంది? వీర పాండ్యన్ రబీ ధాన్యం కుంభకోణంపై రాసిన లేఖపై ఏంచర్యలు తీసుకున్నారో సమాధానం చెప్పాలి. సమాచార హక్కు చట్టం ద్వారా ధాన్యం కొనుగోలు కుంభకోణం వివరాలుకోరాం. ఆ వివరాలన్నీ బయటపెట్టి తీరాల్సిందే. రైతులు రూ.200కోట్లు నష్టపోయారు. నిజమైన రైతులు తాము ధాన్యం అమ్మిన డబ్బులు అందక చెప్పుల రిగేలా తిరుగుతుంటే, ఈ రకంగా దొంగ అకౌంట్‌లు సృష్టించి రైతులకు దక్కాల్సిన సొమ్మును కాజేస్తున్నారు. ఈ డబ్బును కచ్చితంగా రికవరీ చేయాల్సిందే. దీనిపై శ్వేతపత్రం విడుదలచేయాలి. ఏయే వైసీపీ నాయకుల జేబుల్లోకి ఎంత డబ్బులు వెళ్లాయో తేల్చాలి. ధాన్యం కుంభకోణంపై ప్రధానదిన పత్రికల్లోనే కథనాలు వచ్చి మూడు నెలలైనా సమాధానం లేదు. ఈ ఏడాది ఖరీఫ్ ధాన్యం కొను గోళ్లలోనూ బియ్యం దొంగలు వందల కోట్లకు స్కెచ్ రెడీ చేశారని తెలుస్తోంది. ఆపందికొక్కులు రైతుల సొమ్ముకాజేయ కుండాచర్యలు తీసుకోవాలి. సంబంధిత మంత్రి కారుమూరి నాగేశ్వరరావు కూడా వీరపాండ్యన్ రాసినలేఖపై సమాధానం చెప్పాలి. వీరపాండ్యన్ కూడా ఎంత సొమ్ము రికవరీ చేశారో తెల పాలని కోరుతున్నాం. ఆర్బీకేల కేంద్రంగా జరుగుతున్న అవినీతిపై రైతులు అప్రమత్తంగా ఉండాలని పట్టాభిరాం హెచ్చరించారు.

# సీమ సాగు, తాగునీటి ప్రాజెక్టులను అటకెక్కించిన జగన్‌రెడ్డి

- ఉత్తరాంధ్ర, కోస్తా ప్రాంతాలను ఉద్ధరిస్తాడా?
- 3 ఏళ్లలో 3 శాతం కూడా పూర్తికాని ప్రాజెక్టులు
- అప్పులపై పెట్టిన శ్రద్ధ నీటిప్రాజెక్టులపై పెడితే మంచిది
- మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు



అమరావతి, అక్టోబరు 12 (చైతన్యరథం): జగన్మోహన్‌రెడ్డి సీఎం అయ్యాక రాయలసీమ అభివృద్ధి స్తంభించిందని తెలుగుదేశంపార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు చెప్పారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన మాటలు యథాతథంగా... సాగుతాగునీటి ప్రాజెక్టల నిర్మాణం, నిర్వహణ పడకేసిందన్నారు. ఆయన పూర్తి చేస్తానన్న ప్రాజెక్ట్ ల పనులు మూడేళ్లలో మూడుశాతం కూడా పూర్తి కాలేదన్నారు. రాయల సీమకు ఏదో చేస్తామంటూ ఆ ప్రాం త వాసుల్ని రెచ్చగొడుతూ వైసీపీ నేతలు వితండవాదం తెరపైకి తెస్తున్నారు. సొంత జిల్లాకు నీరివ్వలేని జగన్ రెడ్డి రాష్ట్రాన్ని ఉద్ధరిస్తాడంటే ఎవరు నమ్ముతారు? సీమలోని 4జిల్లాలు, నెల్లూరు జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టలకు చంద్రబాబు హయాంలో రూ.10,747. 46 కోట్లు ఖర్చుపెడితే, జగన్‌రెడ్డి ఈ మూడున్నరేళ్లలో కేవలం రూ.2,737.42కోట్లు మాత్రమే ఖర్చుపెట్టా డు. శతాబ్దాలుగా కరువుపీడనలో ఉన్న రాయలసీమ సమస్యకు పరిష్కారం చూపింది స్వర్గీయ ఎన్టీఆర్. ఆయన ప్రారంభించిన హంద్రీనీవా, గాలేరు-నగరి ప్రాజెక్టల పనుల్లో ఈ మూడేళ్ల నుంచి ఇసుమంత పురోగతిలేదు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోఉన్న ఐదేళ్లలో హంద్రీనీవా ప్రాజెక్టకి రూ.5,738 కోట్లు ఖర్చుపెడితే, జగన్‌రెడ్డి రూ.504 కోట్లు మాత్రమే వెచ్చించాడు. ఆ సొమ్ము కూడా అడ్మినిస్ట్రేషన్ ఖర్చు, పాత బిల్లులు చెల్లింపులకే పెట్టారు. హంద్రీనీవా ప్రాజెక్ట్ సామర్థ్యాన్ని 10వేల క్యూసెక్కులకు పెంచుతానని ప్రగల్భాలు పలికిన జగన్ రెడ్డి, ప్రాజెక్ట్ తొలిదశ పనులు జూన్ 2020 నాటికి, రెండోదశ జూన్ 2021కి పూర్తి చేస్తానని చెప్పాడు. కానీ నేటికీ అతీగతిలేదు. ఉరవకొండ నియోజకవర్గంలోని కమ్యూనిటీ లిఫ్ట్ కమ్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ ను జూన్ 2020 కి పూర్తిచేస్తానన్న జగన్ రెడ్డి మాటలకు 2023 వస్తున్నా అతీగతీ లేదు. గాలేరు-నగరి ప్రాజెక్టకి టీడీపీ ప్రభుత్వం రూ.2,394 కోట్లు ఖర్చు పెడితే, జగన్ వచ్చాక రూ.758 కోట్లు మాత్రమే ఖర్చుచేశాడు. టీడీపీ హయాంలో జరిగిన పనులు ఎక్కడివక్కడే జగన్‌రెడ్డి నిలిపేశాడు. హంద్రీనీవా, గాలేరు-నగరి పూర్తిచేయని జగన్‌రెడ్డి రాయల సీమకు ఏం చేస్తాడో చెప్పాలి? అప్పులు, దోపిడీ చేయడంలో చూపుతున్న శక్తిసామర్థ్యాలను ప్రాజెక్టలు పూర్తి చేయడంలో ముఖ్యమంత్రి ఎందుకు చూపడంలేదు? చంద్రబాబు హయాంలో మొదలైన పేరూరు, భైరవాని తిప్ప ప్రాజెక్టల పనులు కూడా జగన్‌రెడ్డి అంగుళం కూడా కొనసాగించలేదు. రాజశేఖర రెడ్డేమో గతంలో కృష్ణా జలాల ఆధారంగా నిర్మాణంలో ఉన్న తెలంగాణ ప్రాజెక్టల నుంచి నీటి హక్కు కోరబోనని బ్రిజేష్ కుమా ర్ ట్రిబ్యునల్‌కు లేఖ రాసి, సీమప్రాజెక్ట్ లకు మరణ శాసనం రాశాడు. జగన్‌రెడ్డేమో నేడు సీమలోని సాగు, తాగుప్రాజెక్టలను పండబెట్టి, ఆ ప్రాంత వాసుల జీవితాలతో చెలగాటమాడుతున్నాడు. రాయలసీమ దుర్భిక్ష నివారణ పథకం కింద రూ.43వేల కోట్లు ఖర్చుపెడతానని డబ్బాలు కొట్టిన జగన్‌రెడ్డి, ఈ మూడున్నరేళ్లలో రూ.4 వేల కోట్లు కూడా ఖర్చుపెట్టలేదు. రాయలసీమ ప్రాజెక్ట్ లను పూర్తి చేయకపోతే, ఆ ప్రాంత వాసులు ఎలా బతుకుతారో ముఖ్యమంత్రి చెప్పాలి. గడికోట శ్రీకాంత్ రెడ్డి ఏర్పాటు చేస్తానంటున్న జేఏసీ ఎక్కడ గడ్డి పీకడానికి పనికొస్తుంది? జగన్ పాలనలో అటు ఉత్తరాంధ్రలో, ఇటు రాయలసీమలో కొందరు కుహనారా జకీయనేతలు, తమ స్వార్థం కోసం జేఏసీలు ఏర్పాటు చేస్తున్నారు. రాయల సీమలోని బడుగు, బలహీన వర్గాల ప్రజలు ఉపాధిలేక, పొట్టకూటి కోసం పక్క రాష్ట్రాలకు వలసపోతున్నారు.

### సీఎం జగన్ రెడ్డి, ఇతర వైసీపీ నేతలు సీమ ద్రోహులే

జగన్‌రెడ్డి, సీమప్రాంత వైసీపీ నేతల ఆస్తులు అధికంగా బెంగుళూరు, చెన్నైలోనే ఉన్నాయి. వారికి సీమ ప్రయోజనాలకంటే పొరుగు రాష్ట్రాలతో అంటకాగడం, వేలకోట్లు వెనకేసుకోవడమే ముఖ్యం. సీమ ప్రాంత వైసీపీ నేతలు, ముఖ్యమంత్రి ముమ్మాటికీ రాయల సీమ ద్రోహులే. దశాబ్దాల నుంచి సీమ వెనుకబాటుకి గురికావడానికి కారణం జగన్‌రెడ్డి, ఆయనతండ్రి రాజశేఖర్‌రెడ్డే. దుర్మార్గుల బారి నుంచి, పాపాత్ముల చెర నుంచి సీమను కాపాడుకోవాల్సిన బాధ్యత అప్రాంత ప్రజలపైనే ఉంది. రాయల సీమ బాధను, అక్కడి ప్రజ ల సమస్యలను పరిష్కరించలేని వారిని తరిమికొట్టాల్సిన సమయం వచ్చింది. సీమ మేలుకోరే మేధావులు, ప్రజాసంఘాల భాగస్వామ్యంతో జగన్‌రెడ్డి రాయల సీమకు చేస్తున్న అన్యాయాన్ని తిప్పికొడతామని కాల్వ శ్రీనివాసులు హెచ్చరించారు.



## అధికార మదంతో అక్రమ అరెస్టులు

**శాసనమండలి ప్రతిపక్ష నేత యనమల**

అమరావతి (చైతన్యరథం), అక్టోబర్ 13: జగన్‌రెడ్డికి అభివృద్ధి చేతకాదు. పేదల ఆఖరి తీర్చడం చేతకాదు. తెలిసిందల్లా అక్రమంగా అర్ధ రాత్రి అరెస్ట్ చేయటమేనని శాసనమండలి ప్రతి పక్షనేత యనమల రామకృష్ణుడు ధ్వజ మెత్తారు. టిడిపి మీడియా కోఆర్డినేటర్ దారపునేని నరేంద్ర అరెస్టు ప్రభుత్వ అరాచకానికి నిదర్శనమని అన్నా రు. నోటీసు ఇవ్వకుండా అరెస్టు చేయడాన్ని కోర్టు లు తప్పు పట్టినా చివాట్లు పెట్టినా జగన్ రెడ్డికి బుద్ధి రావడం లేదా? సిఐడి జగన్ రెడ్డి పెంపుడు కుక్కల తయారైంది. ఇలాంటి కేసులు న్యాయ స్థానంలో నిలబడమని తెలిసి చేయడం దుర్మార్గం. దారపునేని నరేంద్ర ఒంటిపై చిన్న గాయమైనా, కస్టోడియల్ టార్చర్ చేసినట్లు తెలిసినా సీఐడీ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని యనమల హెచ్చరించారు.

## నరేంద్రకు హానితలపెడితే ఊరుకోం

**-జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్**



అమరావతి(చైతన్యరథం) అక్టోబర్ 12: దార పనేని నరేంద్ర పట్ల సీఐడీ వైఖరిని తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టా భిరామ్ తీవ్రంగాఖండించారు. దారపనేనిని ఇంట్లో నుంచి సీఐడీ బలవంతంగా తీసుకెళ్లడమేంటి? దారపనేని నరేంద్రకు హాని తలపెడితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. అక్రమ అరెస్ట్ లకు టీడీపీ నేతలుభయపడేప్రసక్తే లేదని స్పష్టంచేశారు.

## మీడియా గొంతునొక్కడమే

**మాజీమంత్రి నక్కా ఆనంద్ బాబు**



అమరావతి (చైతన్యరథం), అక్టోబర్ 12: దారపనేని నరేంద్రను అరెస్టు చేయడం మీడియా గొంతు నొక్కడమేనని మాజీ మంత్రి నక్కా ఆనంద్ బాబు మండిపడ్డారు. జగన్ రెడ్డి రాజకీయాలకు పోలీసులు అడ్డాగా మారారు. రాష్ట్రంలో పోలీసు రాజ్యం నడుస్తుందనడానికి దారపునేని అరెస్టే సాక్ష్యం. వైసీపీ ప్రభుత్వానికి న్యాయస్థానాలు అంటే లెక్కలేదు. రాష్ట్రంలో పౌరుల ప్రాథమిక హక్కులకు రక్షణ లేకుండా పోయిందని ఆనంద్ బాబు ఆందోళన వ్యక్తంచేశారు.

## నరేంద్ర అరెస్టు పోలీసుల వికృత చర్య

**టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు బోండా ఉమా**



అమరావతి (చైతన్యరథం), అక్టోబర్ 12: టిడిపి కేంద్ర కార్యాలయ మీడియా కో-ఆర్డినేటర్ దారపనేని నరేంద్ర అరెస్టు వికృత చర్య అని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు బోండా ఉమామహేశ్వర రావు దుయ్యబట్టారు. రేపంటూ ఒక రోజు ఉంటుం దని సీఐడీ మర్చిపోవద్దని హెచ్చరించారు. తప్పుడు అరెస్టులకు పాల్పడిన ప్రతి అధికారిని చట్టం ముందు నిలబెడతామని అన్నారు. మీడియా కో - ఆర్డినేటర్లను కూడా అరెస్టు చేసే దృష్ట సంస్కృతి దారుణం. సీఐడీ పనితీరు మార్చుకోకపోతే బుద్ధి చెబుతామని అన్నారు.



## పోలీసులు దొంగల్లా వ్యవహరిస్తున్నారు

**టిడిపిఎల్ పి ఉపనేత నిమ్మల రామానాయుడు**

అమరావతి (చైతన్య రథం), అక్టోబర్ 12: సీఐడీ సీఎం చేతిలో పకోడీ లా మారిందని టిడిఎల్ పి ఉపనేత నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. దారపనేని నరేంద్ర అరెస్టును ఆయన తీవ్రంగా ఖండించారు. పోలీసులే దొంగల్లా మారి అర్థరాత్రుల్లు టీడీపీ నేతల ఇళ్లలో అరాచకాలు చేస్తున్నారు. జగన్ రెడ్డి సీఐడీ పోలీసుల్ని కేవలం కక్ష్య సాధింపు చర్యలకే వాడుతున్నారు. సీఐడీ పోలీసులకు టీడీపీ నేతలు, కార్యకర్తల్ని వేధించడమే డ్యూటీగా మారింది. నరేంద్ర ను వెంటనే విడుదల చేయాలని రామానాయుడు డిమాండ్ చేశారు.

## నరేంద్ర అరెస్టు అప్రజామికం

**మాజీమంత్రి ఆలపాటి రాజా**




అమరావతి (చైతన్యరథం), అక్టోబర్ 12: టిడిపి మీడియా కోఆర్డినేటర్ దారపునేని నరేంద్ర అక్రమ అరెస్టు అప్రజాస్వామికని మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. 41ఎ నోటీసులు ఇవ్వాలని ఉన్నత న్యాయస్థానం నుంచి స్పష్టమైన ఆదేశాలున్నా సిఐడి పోలీసులు ఒంటెద్దు పోకడతో వ్యవవహరిస్తున్నారని అన్నారు. చట్టాన్ని అతిక్రమించే పోలీసులు న్యాయస్థానం ఎదుట దోషులుగా నిలబడక తప్పదని హెచ్చరించారు. దారపునేని నరేంద్రను బేషరతుగా విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# ప్రతిపక్షం గొంతు నొక్కేందుకే!

**జాతీయ అధికార ప్రతినిధి గురజాల మాల్యాద్రి**

అమరావతి (చైతన్యరథం), అక్టోబర్ 12: రాష్ట్రం లో అధికారపక్షాన్ని ప్రశ్నిస్తూ తమ గళాన్ని విన్పిస్తున్న తెలుగుదేశంపార్టీ స్టేట్ మీడియా కోఆర్డినేటర్ దారపు నేని నరేంద్రను అరెస్టు చేయడం ప్రతిపక్షం గొంతు నొక్కే నొక్కడమేనని తెలుగుదేశంపార్టీ జాతీయ అధి కార ప్రతినిధి గురజాల మాల్యాద్రి పేర్కొన్నారు. 41ఎ నోటీసు ఇవ్వకుండా అరెస్టు చేయవద్దని సుప్రీం కోర్టు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినా, గతంలో పలు కేసుల్లో హైకోర్టు చీవాట్లు పెట్టినా సిఐడి పోలీసులు మరో మారు నరేంద్ర విషయంలో అధికారపార్టీ తొత్తులుగా వ్యవహరించారు.



తెలుగుదేశం మీడియా కోఆర్డినేటర్ పార్టీ వాయిస్‌ను దీటుగా విన్పిస్తున్నారన్న కక్షతోనే నరేంద్రను అక్రమంగా అదుపులోకి తీసుకున్నారు. పోలీసు మ్యాన్యువల్ కు విరుద్ధంగా నరేంద్రను అరెస్టు చేయడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే. దారపునేని నరేంద్రకు ఏవిధమైన హాని జరిగినా సిఐడి పోలీసులదే బాధ్యత. సిఐడి పోలీసులు తమ తప్పు తెలుసుకొని నరేంద్రను బేషరతుగా విడుదల చేయాలి. నరేంద్రను తక్షణమే విడుదల చేయకపోతే రాష్ట్రవ్యాప్త ఆందోళన చేపడతామని మాల్యాద్రి హెచ్చరించారు.

## జగన్ రెడ్డి రాజకీయాలకు అడ్డాగా ఎపి సిఐడి



**ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్**

అమరావతి (చైతన్యరథం), అక్టోబర్ 12: జగన్ రెడ్డి రాజకీయాలకు పోలీసులు అడ్డాగా మారాయని రేపల్లె ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ దుయ్యబట్టారు. దారపునేను నరేంద్ర అరెస్టు మీడియా గొంతు నొక్కడమే. రాష్ట్రంలో పోలీసు రాజ్యం నడుస్తుందనడానికి దారపునేని అరెస్టే సాక్ష్యం. వైసీపీ ప్రభుత్వానికి న్యాయస్థానాలు అంటే లెక్కలేదు. రాష్ట్రంలో పౌరుల ప్రాథమిక హక్కులకు రక్షణ లేకుండా పోయింది. నరేంద్ర ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## చట్టవ్యతిరేక శక్తులుగా మారిన పోలీసులు



**మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ నరేంద్ర**

అమరావతి (చైతన్యరథం), అక్టోబర్ 12: చట్టాన్ని రక్షించాల్సిన పోలీసులే చట్ట వ్యతిరేక శక్తులుగా మారారని మాజీ శాసనసభ్యుడు, సంగం డెయిరీ ఛైర్మన్ ధూళిపాళ నరేంద్ర పేర్కొన్నారు. టీడీపీ రాష్ట్ర మీడియా కో ఆర్డినేటర్ దారపనేని నరేంద్రను ఏపీ సీఐడీ పోలీసులు అక్రమ అరెస్ట్ ను ఖండిస్తున్నాం. 41ఏ నోటీసులు ఇవ్వాలని న్యాయస్థానాలు చెప్పినా పట్టించుకోకపోవడం సిగ్గుచేటు. దారపనేనికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని అన్నారు.

## నరేంద్ర అరెస్టు దుర్మార్గం



**మాజీమంత్రి అయ్యన్న పాత్రుడు**

అమరావతి (చైతన్యరథం), అక్టోబర్ 12: టీడీపీ మీడియా కో ఆర్డినేటర్ దారపనేని నరేంద్ర అరెస్ట్ దుర్మార్గమని మాజీమంత్రి చింతకాయల అయ్యన్న పాత్రుడు అన్నారు. ప్రజా వ్యతిరేకత నుండి తప్పించుకునేందుకే అక్రమ అరెస్టులు చేస్తున్నారని తెలిపారు. అక్రమ అరెస్టులు సీఐడీకి అలవాటుగా మారాయి. జగన్ రెడ్డి అరాచకానికి అండగా నిలిచే అధికారులు భవిష్యత్ గుర్తు చేసుకోండి. ఈ రోజు జగన్ రెడ్డి కోసం అరెస్టు చేశారు. భవిష్యత్తులో మీకు చుక్కలు తప్పవని హెచ్చరించారు.


## రాజ్యాంగ వ్యతిరేక చర్యలకు పాల్పడటం సిగ్గుచేటు

**టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రణవ్ గోపాల్**



అమరావతి (చైతన్యరథం), అక్టోబర్ 12: దారపనేని నరేంద్రను సీఐడీ పోలీసులు అక్రమ అరెస్ట్ ను టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రణవ్ గోపాల్ తీవ్రంగా ఖండించారు. రాజ్యాంగాన్ని పరిరక్షిస్తూ విద్యార్థులకు ఆదర్శంగా ఉండాల్సిన పోలీసులు రాజ్యాంగ వ్యతిరేక విధానాలకు పాల్పడటం సిగ్గుచేటు. ప్రశ్నించే వారిని అరెస్ట్ చేస్తే రాబోయే రోజుల్లో అరెస్ట్ లు చేయడానికి జైళ్లు సరిపోవు. అక్రమ అరెస్ట్ లను విద్యార్థి లోకం హర్షించదని ప్రణవ్ పేర్కొన్నారు.

## అవినీతి నుంచి ప్రజలదృష్టి మళ్లించేందుకే!



**మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు**

అమరావతి (చైతన్యరథం), అక్టోబర్ 12: దారపనేని నరేంద్ర అరెస్టును మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వం ˜రావు తీవ్రంగా ఖండించారు. అసమర్ధత, అవినీతి నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకే జగన్ రెడ్డి టీడీపీ కార్యాలయంలో ఉండేవారిపై కక్ష సాధింపులకు పాల్పడు తున్నారని దుయ్యబట్టారు. అక్రమ కేసులు, దాడులకు టీడీపీ కార్యకర్తలు, నేతలు భయపడబోరని అన్నారు. దారపనేని నరేంద్రను వెంటనే విడుదల చేయాలని దేవినేని ఉమా డిమాండ్ చేశారు.

## ఇంకెన్నాళ్లీ తప్పుడు కేసులు?



**మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు**

అమరావతి (చైతన్యరథం), అక్టోబర్ 12: టిడిపి మీడియా కోఆర్డినేటర్ దారపునేని నరేంద్రను సిఐడి అక్రమంగా అరెస్టు చేయడాన్ని మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు తీవ్రంగా ఖండించారు. నరేంద్రను ఏ కేసులో అరెస్టు చేశారో కూడా చెప్పలేని పరిస్థితుల్లో పోలీసులు ఉన్నారని, ఇలాంటి తప్పుడు కేసులు ఇంకెన్నాళ్లని ప్రశ్నించారు. నరేంద్రకు తెలుగుదేశం పార్టీ అన్నివిధాలా అండగా ఉంటుందని అన్నారు.

## నరేంద్ర అరెస్టు చట్ట వ్యతిరేకం



**పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య**

అమరావతి (చైతన్యరథం), అక్టోబర్ 12: సీనియర్ జర్నలిస్ట్ అంకబాబు కేసులో 41 %ఙా% నోటీసు ఇచ్చిన తర్వాత నరేంద్రను అరెస్ట్ చేసి అదే కేసులో పోలీసు స్టేషన్ కు తీసుకొని వెళ్లడం చట్ట వ్యతిరేకమని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య పేర్కొన్నారు. నరేంద్ర అరెస్టు సిఐడి తొందరపాటు చర్య అన్నారు. ఎవరినో సంతోషపెట్టడం కోసం, ఎవరి కళ్లల్లోనో ఆనందం చూడడం కోసం తప్పుటడుగులు వేస్తే సిఐడీకి భంగపాటు తప్పదని హెచ్చరించారు. త్వరలో సిఐడి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని వర్ల రామయ్య పేర్కొన్నారు.

## టిడిపి వాణిజ్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డూండీ రాకేష్



అమరావతి (చైతన్యరథం), అక్టోబర్ 12: వాట్సప్ మెసేజ్ లు ఫార్వార్డ్ చేశాడని టిడిపి మీడియా కోఆర్డినేటర్ దారపునేని నరేంద్ర ను అరెస్టు చేయడం దారుణమని టిడిపి వాణిజ్యవిభాగం రాష్ట్ర అధ్యక్షుడు డూండీ రాకేష్ తీవ్రంగా ఖండించారు. సిఐడి పోలీసులు ఎవరి కళ్లలో ఈ పనులు చేస్తున్నారో రాష్ట్రప్రజలందరికీ తెలిసిందేనన్నారు. వైసిపి ప్రభుత్వానికి తొత్తులుగామారి టిడిపి నేతలను వేధిస్తున్న పోలీసులు భవిష్యత్తులో మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చిరించారు.

## జగన్ రెడ్డి అరాచకాలకు అడ్డు లేకుండా పోతోంది!

**టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు కళావెంకట్రావు**



అమరావతి (చైతన్యరథం), అక్టోబర్ 12: రాష్ట్రంలో జగన్ రెడ్డి అరాచాకాలకు అడ్డూ అదుపు లేకుండా పోతోందని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు కిమిడి కళావెంకట్రావు పేర్కొన్నారు. అర్ధరాత్రి దొంగల్లా వెళ్లి నరేంద్ర అరెస్టు చేయటం సిగ్గుమాలిన చర్య అని అన్నారు. చట్ట విరుద్దంగా వ్యవహరిస్తున్న సిఐడీ పోలీసులు భవిష్యత్ లో మూల్యం చెల్లించక తప్పదన్నారు. నరేంద్రకు ఏం జరిగినా సీఎం జగన్ రెడ్డి, సీఐడీ చీఫ్ సునీల్ కుమార్ దే బాధ్యత అని చెప్పారు.

## తప్పుడు కేసులు ఇంకెన్నాళ్లు



**కార్యకర్తల సంక్షేమ విభాగం కోఆర్డినేటర్ శిష్టా లోహిత్**

అమరావతి (చైతన్యరథం), అక్టోబర్ 12: టీడీపీ నేత దారపనేని నరేంద్ర అక్రమ అరెస్టును తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమ విభాగం రాష్ట్ర కోఆర్డినేటర్ శిష్టా లోహిత్ తీవ్రంగా ఖండించారు. నరేంద్రను ఏ కేసులో అరెస్టు చేశారో కూడా చెప్పలేదని అన్నారు. తప్పుడు కేసులు, అరెస్టులు ఇంకెన్నాళ్లు? అక్రమ అరెస్టులపై కోర్టు ఎన్నిసార్లు చివాట్లు పెట్టినా సీఐడీ తీరు మారడం లేదు. 41%ఙా% నోటీసు ఇవ్వాలని నిబంధనలు స్పష్టంగా చెబుతున్నా.. అక్రమ అరెస్టుకు తెగబడిన అధికారులు కోర్టు ముందు దోషులుగా నిలబడక తప్పదని హెచ్చరించారు.

# మహాపాదయాత్రకు తణుకు ప్రజల బ్రహ్మరథం

- అడ్డుకునేందుకు మంత్రి కారుమూరి విఫలయత్నం
- వైసిపి పెయిడ్ బ్యాచ్ తో నినాదాలు, నల్లబెలూన్లు
- యాత్రకు భారీఎత్తున తణుకు ప్రజల సంఘీభావం

(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - తణుకు)

తణుకు నియోజకవర్గంలో కొనసాగుతున్న అమరావతి రైతుల మహా పాదయాత్రను అడ్డుకునేందుకు ఆ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి కారుమూరి నాగేశ్వరరావు గత రెండురోజులుగా చేయని ప్రయత్నమంటూ లేదు. అమరావతి రైతులపై ప్రజల్లో నెలకొన్న అభిమానం ముందు కారుమూరి కుట్రలు పనిచేయలేదు. తణుకు ప్రాంత ప్రజలకు రైతులకు అడుగడుగునా ఎదురేగి హారతులిచ్చి పూలుచల్లుతూ బ్రహ్మరథం పట్టారు. మంత్రి కారుమూరి పాదయాత్రను భగ్నం చేసేందుకు ఒక పథకం ప్రకారం వికేంద్రీకరణకు మద్దతుగా తణుకులో తన ఫోటోలతో రాజధాని రైతులు గో బ్యాక్ అంటూ ఫ్లెక్సీలు ఏర్పాటుచేశారు. తణుకు నరేంద్ర సెంటర్ కు అమరావతి రైతుల పాదయాత్ర చేరుకుంటుందనగా... సాయంత్రం 4గంటల ప్రాంతంలో పాదయాత్రకు వ్యతిరేకంగా వైసిపి పెయిడ్ బ్యాచ్ సిద్ధమైంది. తణుకు నరేంద్ర సెంటర్ లో భారీగా పోలీసులను మొహరించారు. అమరావతి రైతులకు వ్యతిరేకంగా కొందరు నల్ల బెలూన్లను వదిలి ప్లకార్డులను ప్రదర్శించారు. తణుకు నరేంద్ర కూడలి మీదుగా ఉండ్రాజవరం వరకు పాదయాత్ర కొనసాగాల్సి ఉండగా, నిరసన తెలిపేందుకు వైసిపి నేతలు మున్సిపల్ సిబ్బందిని తీసుకువచ్చారు. మూడు రాజధానులకే తమ మద్దతంటూ నినాదాలు చేశారు. అయితే అప్పటికే అమరావతి రైతులకు మద్దతుగా పరిసర ప్రాంతాల నుంచి అక్కడకు వచ్చిన రైతులు, ప్రజలు అమరావతి రైతులకు మద్దతుగా నినాదాలు చేశారు. పోలీసులు అమరాతి మద్దతుదారులను తోసేయడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అమరావతి రాజధాని కావాలంటూ తణుకు నరేంద్ర సెంటర్లో స్థానికులు జెండాలు ఊపుతూ అమరావతి రైతులకు సంఘీభావం తెలిపారు. రైతులకు సంఘీభావంగా వంద ట్రాక్టర్లలో పాదయాత్రకు తరలివచ్చారు. అమరావతి రైతులకు మద్దతుగా తణుకు పరిసరాల నుంచి పెద్దఎత్తున జనం చేరుకోవడంతో వైసిపి పెయిడ్ బ్యాచ్ తోక ముడిచింది. అడుగడుగునా జయజయ ధ్వానాల మధ్య వందలాదిమంది స్థానికులు వెంటరాగా, అమరాతా పాదయాత్ర తూ.గో.జిల్లాలోకి ప్రవేశించింది. ఉండ్రాజవరం మండలం పాలంగిలో నిడదవోలు మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు ఘన స్వాగతం పలికారు. ఉదయం వేల్పూరులో అమరావతి రైతులకు వినూత్న స్వాగతం లభించింది. పూలు, మొక్కలతో వినాయకుడు, శివలింగాల ఆకారంలో ప్రదర్శన ఏర్పాటుచేశారు. మొక్కలతో జై అమరావతి అని అలంకరించి ఘనంగా స్వాగతం పలికారు.






### పాదయాత్రకు వస్తున్న ఆదరణ తట్టుకోలేకే అడ్డంకులు

తమ పాదయాత్రకు ప్రజలనుంచి వస్తున్న ఆదరణ తట్టుకోలేకే అడ్డంకులు సృష్టిస్తున్నారని అమరాతి మహిళా ఐకాస నాయకురాలు రాయపాటి శైలజ పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి జగన్

ఈ రాష్ట్రానికి పట్టిన చీడ అని మండిపడ్డారు. మూడు రాజధానులు కావాలని మీతో ఎవరు చెప్పారో బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. మూడు రాజధానులపై మీకు రోజు రోజుకూ ఎందుకు ప్రేమ పెరిగి పోతుందో రాష్ట్రప్రజలందరికీ తెలుసునన్నారు. అమరావతిపై తప్పుడు ప్రచారాలు చేయొద్దు... ఇలా చేయడం వల్ల మీ రాజకీయ సమాధి మీరే కట్టుకుంటున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిదులు మారాలని అన్నారు. విశాఖలో వైసిపి నేతలు చేసేవన్నీ భూ దందాలే... ఎక్కడ చూసినా బెదిరింపులతో భూములు లాక్కుంటున్నారని దుయ్యబట్టారు.

### జగన్ వద్ద మార్కుల కోసం కారుమూరి తాపత్రయం!

జగన్ వద్ద మార్కులు కొట్టేసేందుకే మంత్రి కారుమూరి నాగేశ్వరరావు తమకు వ్యతిరేకంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారని అమరావతి రైతు జెఎసి నేత రాజశేఖర్ రెడ్డి తెలిపారు. ఇది ఒక మంత్రి చేయాల్సిన పని కాదన్నారు. అభివృద్ధి అని ఫ్లెక్సీలు వేశారు... రాష్ట్రంలో అభివృద్ధి ఎక్కడ ఉందో చెప్పాలన్నారు. పార్టీ రంగులు చెట్లకు వేసి అదే అభివృద్ధి అనుకుంటున్నారని దుయ్యబట్టారు. నల్ల బెలూన్లు ఎగరేసినంత మాత్రాన మంత్రిగా పేరు రాదు... ఇకనైనా ఆయన మారితే మంచిదని అన్నారు. రైతులు భూములిచ్చింది వాళ్ళకోసం కాదు 5 కోట్ల ఆంధ్రుల కోసమని తెలిపారు.

### నేటి పాదయాత్ర వివరాలు

అమరావతి మహాపాదయాత్ర ఈనెల 13వతేదీన 15కిలోమీటర్ల మేర కొనసాగుతుంది. గురువారం ఉదయం 08:30 గంటలకు నిడదవోలు నియోజకవర్గం ఉండ్రాజవరంలో ప్రారంభమవుతుంది. వేలివెన్నులో భోజన విరామం తీసుకుంటారు. అనంతరం రాత్రికి మునిపల్లె చేరుకొని అక్కడ బసచేస్తారు.



# ఇష్టానుసారంగా ఆక్రమణల వల్లే వరద నీటి ప్రవాహానికి అడ్డంకి

- ఇరిగేషన్, రెవెన్యూ అధికారుల వైఫల్యమే ప్రధాన కారణం
- ఆక్రమణలు తొలగించి.. ప్రొటెక్షన్ వాల్ నిర్మించాలి
- బాధితుల ఆవేదన వర్ణనాతీతంగా ఉంది
- జిల్లా అధికారులు వెంటనే స్పందించాలి
- ప్రభుత్వానికి మాజీ మంత్రి పరిటాల సునీత డిమాండ్
- జోరువర్షంలోనే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ పరామర్శ



అనంతపురం (చైతన్యరథం), అక్టోబర్ 12: ఇష్టానుసారంగా వాగులు, వంకలు ఆక్రమించడం.. వాటిపై ప్రభుత్వ పర్యవేక్షణ లేకపోవడం వల్లనే అనంతపురం రూరల్ పరిధిలోని పలు కాలనీలు నీట మునిగాయని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. రుద్రంపేట వంక పొంగి పొర్లడంతో రాప్తాడు నియోజకవర్గ పరిధిలోని సుందరయ్య కాలనీ, జాకీర్ కొట్టాలు, దండోరాకాలనీ, ఆదర్శనగర్, బి ఎన్ ఆర్ కాలనీ, గొడుగు ముత్యాలప్ప కాలనీ తదితర ప్రాంతాల్లోని నివాస గృహాలు నీట మునిగాయి. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి పరిటాల సునీత హైదరాబాద్ నుంచి హుటాహుటిన అనంతపురం వచ్చారు. పరిటాల శ్రీరామ్ తోపాటు పలువురు స్థానిక నాయకులతో కలసి కాలనీల్లో పర్యటించి.. బాధితుల కష్టాలు అడిగి తెలుసుకున్నారు. రాత్రి ఒంటి గంట నుంచి నీరు ఇళ్లలోకి వచ్చి ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని కాలం గడిపామని బాధితులు వాపోయారు. విద్యుత్ సరఫరా లేక ఇళ్లలోని వస్తువులన్నీ తడిచిపోయాయని..ఆకలితో ఉండాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. ఉదయం నుంచి తెదేపా శ్రేణులుపై కాలనీలలో అహార్రాన్ని సరఫరా చేశారని సునీత, శ్రీరామ్ లకు బాధితులు తెలిపారు. ఈ సందర్భంగా సునీత, శ్రీరామ్ బాధితులను పరా మర్శిస్తుండగానే భారీ వర్షం కురిసింది. వర్షంలోనే కాలనీల్లోని పలువురి ఇళ్ల వద్దకు వెళ్లి పరిస్థితిని తెలుసుకున్నారు. వర్షంలో తడుస్తూనే పర్యటన సాగింది. అనంతరం పరిటాల సునీత మాట్లాడుతూ ఇక్కడ బాధితుల బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయన్నారు. రాత్రి నుంచి నిద్రాహారాలు మాని బిక్కు బిక్కు మంటూ గడిపారన్నారు. మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. ఈ పరిస్థితి పై ప్రభుత్వం వెంటనే స్పందించి బాధితులకు సాయం అందించాలన్నారు. బాధితులకు ఎంత నష్టం జరిగిందన్నది అంచనా వేసి వారికి పరిహారం ఇవ్వడంతో పాటు తక్షణ సాయంగా వారికి ఆహారం, పునరావాసం కల్పించాలన్నారు. ప్రభుత్వం ముందస్తుగా వర్షాలు, వరదల్ని అంచనా వేయడంలో విఫలమైందన్నారు. మరోవైపు వంక చుట్టూ ఇష్టానుసారం ఆక్రమణలకు గురి కావడం.. దానికి పట్టాలు కూడా ఇవ్వడంతోనే ఈ సమస్య వచ్చిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఈ వంకపై మూడు బ్రిడ్జిలు నిర్మించామని, ఇక్కడ ప్రొటెక్షన్ వాల్ కు అనుమతి వచ్చిందన్నారు. ఆ పనులు ప్రారంభించే లోపు ప్రభుత్వం మారిందన్నారు. ఈ ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి వంక చుట్టూ ఆక్రమణలు తొలగించి.. బాధితులకు మరో చోట ఇళ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

అలాగే ప్రొటెక్షన్ వాల్ నిర్మించి.. కాలువలు క్రమం తప్పకుండా పూడిక తీయాలని సూచించారు. ముఖ్యంగా హైవే లోనేనడిమి వంక బ్రిడ్జికి కంప చెట్లు అడ్డంగా ఉన్నాయని కనీసం వాటిని తొలగించే విధంగా కూడా అధికారులు చర్యలు తీసుకోలేదని, తక్షణమే కాలువకు అడ్డంకిగా ఉన్న పొదలని తొలగించి నీరు కిందికి సాఫీగా వెళ్లేలా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని, అధికారులను సునీత, శ్రీరామ్ డిమాండ్ చేశారు.





# జాతీయం

NATIONAL NEWS

# హిందీని రుద్దితే తీవ్రపరిణామాలు ఎదుర్కోవాలి





## తమిళనాడు సీఎం స్టాలిన్ హెచ్చరిక

## దేశం ముక్కలే : ఎండీఎంకే, టీఎన్‌సీసీ

చెన్నై, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం జాతీయ భాష పేరుతో హిందీని బలవంతంగా రుద్దేవ ప్రయత్నం చేస్తోందని తమిళులు తీవ్రంగా మండిపడుతున్నారు. కేంద్రం తన ప్రయత్నాలను విరమించుకోవాలని లేక పోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కొవలసి ఉంటుందని డీఎంకే అధినేత, తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ హెచ్చరించారు. భాషను బలవంతంగా రుద్దితే దేశం ముక్కలవుతుందని ఎండీఎంకే ప్రధాన కార్యదర్శి వైగో, టీఎన్‌సీసీ అధ్యక్షుడు కేఎస్. అళగిరి వేర్వేరుగా కేంద్రాన్ని హెచ్చరించారు.కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా సారథ్యంలో ఏర్పాటైన పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ ఇటీవల సమావేశమై మొత్తం 112 సిఫార్సులతో 11వ నివేదికను రాష్ట్రపతి కార్యాలయానికి పంపినట్లు వైగో ఒకప్రకటనలో పేర్కొన్నారు. అధికార భాష పేరుతో దేశవ్యాప్తంగా హిందీని బలవంతంగా రుద్దేందుకు కేంద్రం చర్యలు చేపట్టిందని తెలిపారు. ఇది హిందీ భాష తెలియని ప్రజలపై సాగించే యుద్ధంగా ఆయన పేర్కొన్నారు. ఆంగ్ల భాషను పూర్తిగా అరికట్టి, హిందీ భాషను అన్ని స్థాయిల్లో నిర్బంధం చేయడమే భారతీయ జనతా పార్టీ లక్ష్యమని తెలిపారు. ఇదే పరిస్థితి కొనసాగిన పక్షంలో దేశంలో అలజడి చెలరేగి, ప్రశాంత వాతావరణానికి భగ్నం ఏర్పడుతుందని హెచ్చరించారు.

తమిళ ప్రజలపై హిందీ భాషను బలవంతంగా రుద్దేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని టీఎన్‌సీసీ అధ్యక్షుడు కేఎస్.అళగిరి మండిపడ్డారు. ఈ చర్యల వల్ల కేంద్రం తీవ్రమైన పరిణామాలు ఎదుర్కోవలసి ఉంటుందని ఆయన హెచ్చరించారు. బీజేపీ పాలనలో హిందీని అధికారిక భాషగా చేసేందుకు తీవ్ర ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. గత 75ఏళ్లుగా భిన్నత్వంలో ఏకత్వంగా భారత ప్రజాస్వామ్యం ఉందని, దీనికి బీజేపీ పాలకులు తిలోదకాలిచ్చి హిందీని దేశప్రజలపై బలవంతంగా రుద్దేందుకు ప్రయత్నిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# పెద్ద నోట్ల రద్దుపై సుప్రీంకోర్టులో విచారణ

**అఫిడవిట్లు దాఖలు చేయాలని కేంద్రం, ఆర్బీఐకి ఆదేశాలు**

**నవంబరు 9న విచారణ**



న్యూఢిల్లీ, అక్టోబరు 12: ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్రప్రభుత్వం రూ.500, రూ.1,000 నోట్లను రద్దు చేయడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పలు పిటిషన్లపై నవంబరు 9న సుప్రీంకోర్టు విచారణ జరుపనుంది. పెద్ద నోట్లను రద్దుకు సంబంధించిన వివరాలతో అఫిడవిట్లను దాఖలు చేయాలని సుప్రీంకోర్టు బుధవారం కేంద్ర ప్రభుత్వాన్ని, భారతీయ రిజర్వు బ్యాంకును ఆదేశించింది. ఈ పిటిషన్లపై రాజ్యాంగ ధర్మాసనం నవంబరు 9న విచారణ జరుపుతుందని తెలిపింది. కేంద్ర ప్రభుత్వం 2016 నవంబరు 8న పెద్ద నోట్లను రద్దు చేసిన విషయం తెలిసిందే. రూ.500, రూ.1,000 నోట్లను రద్దు చేసినట్లు ప్రధాని మోదీ ప్రకటించారు. ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ అనేక పిటిషన్లు సుప్రీంకోర్టులో దాఖలయ్యాయి. వీటిపై సెప్టెంబరు 28న విచారణ జరిగింది. అటార్నీ జనరల్ ఆర్ వేంకటరమణి, సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు. పెద్ద నోట్లను రద్దు చేసి ఆరేళ్లు గడిచిపోయిందన్నారు.పిటిషనర్ల తరపున సీనియర్ అడ్వకేట్లు పి.చిదంబరం, శ్యామ్ దివాన్ వాదనలు వినిపించారు. ప్రభుత్వ నిర్ణయం చెల్లుబాటుపై సవాలు చేయడానికి ఇప్పటికీ అవకాశం ఉందన్నారు. కార్యనిర్వాహక ఆదేశాల ద్వారా కరెన్సీ నోట్లను రద్దు చేసే అధికారం ప్రభుత్వానికి లేదని తెలిపారు. ఈ సమస్య భవిష్యత్తుకు కూడా సంబంధించినదని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి దాఖలైన 58 పిటిషన్లపై జస్టిస్ ఎస్ అబ్దుల్ నజీర్, జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ ఏఎస్ బోపన్న, జస్టిస్ వి.రామసుబ్రహ్మణ్యం, జస్టిస్ బీవీ నాగరత్నలతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం విచారణ జరుపుతోంది.

# తదుపరి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్



కేంద్రానికి చీఫ్ జస్టిస్ లలిత్ సిఫారసు

50వ ప్రధాన న్యాయమూర్తిగా వచ్చేనెల 9న బాధ్యతల స్వీకారం2024 నవంబరు 10 దాకా పదవిలో.. అనేక రాజ్యాంగ ధర్మాసనాల్లో జస్టిస్ చంద్రచూడ్ కీలక పాత్ర అయోధ్య, ఆధార్, గోప్యతపై పలు చరిత్రాత్మక తీర్పులు

న్యూఢిల్లీ, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): భారత తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా సీనియర్ న్యాయమూర్తి జస్టిస్ ధనంజయ యశ్వంత్(డీవై) చంద్రచూడ్ పేరును ప్రస్తుత ప్రధాన న్యాయూర్తి యుయు లలిత్ సిఫారసు చేశారు. ఈ మేరకు ఆయన కేంద్రానికి లేఖ రాశారు. ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ లలిత్ వచ్చే నెల 8న రిటైర్ అవుతారు. నిబంధనల ప్రకారం ప్రస్తుత న్యాయమూర్తి లలిత్ తన తర్వాత సీనియర్ అయిన జస్టిస్ చంద్రచూడ్ పేరును సిఫారసు చేస్తూ కేంద్రానికి లేఖ రాశారు. జస్టిస్ చంద్రచూడ్ 50వ సీజేఐగా బాధ్యతలు చేపడతారు. ఆయన 2024 నవంబరు 10వరకు ఈపదవిలో కొనసాగుతారు.వివిధ రాజ్యాంగ ధర్మాసనాలలో సభ్యులుగా అయోధ్య వివాదం, గోప్యత హక్కు, వ్యభిచారం, ఆధార్ చట్టబద్ధత, శబరిమల మొదలైన కీలక అంశాలపై చరిత్రాత్మక తీర్పులు వెలువరించారు. స్వలింగ సంపర్కం నేరం కాదని ఐపీసీ సెక్షన్ 377లో ఓభాగాన్ని కొట్టివేశారు. మహిళలందరికీ అబార్షన్ హక్కు ఉందని ఇటీవలే మరో చరిత్రాత్మక తీర్పు ఇచ్చారు.మెడికల్ టెర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ (ఎంటీపీ) చట్టంపరిధిని విస్తరించారు. ప్రధానన్యాయమూర్తి కార్యాలయం కూడా సమాచార హక్కు చట్టం పరిధిలోకి రావాల్సిందేనని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులో ఆయన భాగస్వామి. వివాహంలో మహిళ కు లైంగిక స్వేచ్ఛను ప్రసాదిస్తూ వివాహేతర సంబంధాన్ని నేరంగా పరిగణించే నిబంధనలను రద్దు చేశారు.

**ప్రధాన న్యాయమూర్తిగా చేసిన చంద్రచూడ్ తండ్రి**

జస్టిస్ డీవై చంద్రచూడ్ 1959 నవంబరు 11న జన్మించారు. జస్టిస్ చంద్రచూడ్ తండ్రి జస్టిస్ యశ్వంత్ విష్ణు చంద్రచూడ్ కూడా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా దీర్ఘకాలం పనిచేయడం విశేషం. 1978 ఫిబ్రవరి 22 నుంచి 1985 జూలై 11 వరకు ఆయన చీఫ్ జస్టిస్‌గా వ్యవహరించారు. తండ్రీ కుమారులిద్దరూ ప్రధాన న్యాయమూర్తులవడం దేశచరిత్రలో ఇదే ప్రథమం. జస్టిస్ డీవై చంద్రచూడ్ ఢిల్లీ యూనివర్సిటీ నుంచి 1982లో బీఎల్ పట్టా పొందారు. 1983లో హార్వర్డ్ లా స్కూల్‌లో మాస్టర్స్ ఆఫ్ లాస్ (ఎల్ఎల్ఎం) చేశారు. అక్కడే ఉండి 1986లో జ్యూరిడికల్ సైన్స్‌లో డాక్టరేట్(ఎస్‌జేడీ) పూర్తి చేశారు. 2000 మార్చి 29న బోంబే హైకోర్టు న్యాయమూర్తిగా, 2013లో అలహాబాద్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేశారు. 2016 మే 13న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు.




# నైజీరియాలో కనీవినీ ఎరుగని వరదలు

## 500మంది దుర్మరణం ◆ 14లక్షలమంది నిరాశ్రయం



అబుజా: నైజీరియాలో గత దశాబ్దంలో ఎన్నడూ లేనివిధంగా సంభవించిన ఘోరమైన వరదల్లో సుమారు 500 మంది మరణించారు. వర్షాకాలం ప్రారంభమైనప్పటి నుండి 1.4 మిలియన్ల మంది ప్రజలు తమ ఇళ్ల నుండి నిరాశ్రయులయ్యారని ప్రభుత్వం తెలిపింది. సమృద్ధిగా కురుస్తున్న వర్షాలు, పేలవమైన మౌలిక సదుపాయాల కారణంగా సంభవించిన వరదలు ఆఫ్రికాలోని అత్యధిక జనాభా కలిగిన దేశం యొక్క విస్తారమైన ప్రాంతాలను ప్రభావితం చేశాయి. ఆహార అభద్రత, ద్రవ్యోల్బణాన్ని మరింత దిగజార్చగలవని భయాందోళనలు నెలకొన్నాయి. నైజీరియా మానవ వనరుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ 1.4 మిలియన్ల మంది ప్రజలు నిరాశ్రయులయ్యారు, సుమారు 500 మంది వ్యక్తులు మరణించగా, మరో 1546 మంది గాయపడ్డారని తెలిపింది. అదేవిధంగా, 45,249 ఇళ్ళు పూర్తిగా దెబ్బతిన్నాయి..70,566 హెక్టార్ల వ్యవసాయ భూములు పూర్తిగా నాశనమయ్యాయని మంత్రిత్వ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఇన్ఫర్మేషన్ రోడా ఇషాకు ఇలియా తెలిపారు. నేషనల్ ఎమర్జెన్సీ మేనేజ్‌మెంట్ ఏజెన్సీ ప్రతినిధి మంజో ఎజెకిల్ బుధవారం ఎఎఫ్‌పికి తాజా గణాంకాలు తెలియజేశారు. వర్షాకాలం సాధారణంగా జూన్‌లో మొదలవుతుంది. అయితే ఈసారి చాలా మరణాలు, నిరాశ్రయుల తరలింపు ప్రక్రియ అగస్టు, సెప్టెంబర్‌లో ప్రారంభమయ్యాయని ఎజెకిల్ తెలిపారు. వరదల కారణంగా నష్టపోయిన ప్రజలకు ఉపశమనం కలిగించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని మానవవనరుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ అధికారి నాసిర్ సాని-గ్వార్జో తెలిపారు.

### తీవ్రమైన ఇంధన కొరత

పొరుగు రాష్ట్రాల్లో వరదల కారణంగా ట్యాంకర్లను అడ్డుకోవడంతో ఇంధన కొరత తీవ్రమైంది. ఈ వారం రాజధాని అబుజాలోని పెట్రోల్ బంకుల వద్ద పొడవైన క్యూలు ఏర్పడింది. దక్షిణ అనంబ్రా రాష్ట్రంలో, నైజర్ నది వరదల సమయంలో గత శుక్రవారం పడవ బోల్తా పడడంతో 76మంది మరణించారు. రాబోయే వారాల్లో మరింత సమృద్ధిగా వర్షాలు కురుస్తాయని భావిస్తున్నారు. వర్షాకాలం సాధారణంగా ఉత్తరాది రాష్ట్రాల్లో నవంబర్‌లో,దక్షిణాదిలో డిసెంబర్‌లో ముగుస్తుంది. గురువారం వరకు తారాబా, ఎబోనీ, బెన్యూ, క్రాస్ రివర్స్ స్టేట్‌లోని కొన్ని ప్రాంతాలలో భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేస్తున్నట్లు వాతావరణ సంస్థ ఫేస్‌బుక్‌లో పేర్కొంది.

### ఆకస్మిక వరదలకు అవకాశం

అనేక ఆనకట్టల నుండి నీటిని విడుదల చేయడం వల్ల కూడా వరదలు సంభవించాయి. ప్రజలు ప్రాంతీయ ప్రణాళిక(నియమాలు) ఉల్లంఘించి జల మార్గాల దగ్గర నిర్మించడం(ఇళ్లు, భవనాలు) వలన కూడా అధిక స్థాయి నష్టం జరిగిందని ఎజెకిల్ చెప్పారు.

### ఆహార కొరత ప్రమాదం

2012లో 363మంది మరణించగా, 2.1మిలియన్లకు పైగా వరదల కారణంగా నిరాశ్రయులయ్యారు. ఉప-సహారా ఆఫ్రికా వాతావరణ మార్పుల వల్ల అసమానంగా ప్రభావితమైంది. ఇదిలావుండగా రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ప్రభావం కారణంగా ఇప్పటికే అనేక ఆర్థిక వ్యవస్థలు ఎదురీదుతున్నాయి. స్థానిక ఉత్పత్తిని ప్రోత్సహించడానికి బియ్యం దిగుమతులు నిషేధించారు. దాదాపు 200 మిలియన్ల జనాభా ఉన్న దేశంలో వినాశకరమైన వరదలు ధరలను ప్రభావితం చేయగలవని వరి ఉత్పత్తిదారులు హెచ్చరించారు.

ప్రపంచ ఆహార కార్యక్రమం, యుఎన్ ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ నివేదిక ప్రకారం గత నెలలో విపత్తుస్థాయి ఆకలిని ఎదుర్కొంటున్న ఆరు దేశాలలో నైజీరియా ఒకటి.

# ఆయిల్ ఉత్పత్తి తగ్గిస్తే సౌదీపై దౌత్యపరమైన చర్యలు

### అమెరికా అధ్యక్షుడు బైడెన్ హెచ్చరిక



వాషింగ్టన్: రియాద్ నేతృత్వంలోని ఒపెక్ ం కూటమి చమురు ఉత్పత్తిని తగ్గించే ప్రణాళికలను ప్రకటించిన తర్వాత సౌదీ అరేబియాపై దౌత్యపరమైన చర్యలు ఉంటాయని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ బుధవారం చెప్పారు. ఈ చర్య రష్యా వంటి చమురు ఎగుమతిదారులకు మద్దతు ఇచ్చేదిగా ఉందని అమెరికా తెలిపింది. మేము సౌదీ అరేబియాపై ప్రతి స్పందించబోతున్నాం.వారు తిరిగి వచ్చినప్పుడు మేము చర్య తీసుకుంటామని అమెరికా అధ్యక్షుడు బైడెన్ వైట్ హౌస్ వద్ద విలేకరులతో అన్నారు.

చమురు ఉత్పత్తిని తగ్గించాలన్న ఒపెక్ దేశాల నిర్ణయం నేపథ్యంలో సౌదీ అరేబియాకు అమెరికా అయుధ విక్రయాలను నిలిపివేయాలని పిలుపునిస్తూ భారతీయ-అమెరికన్ కాంగ్రెస్ సభ్యుడు రో ఖన్నాతో సహా చట్టసభ సభ్యులు అడిగిన ప్రశ్నకు ఆయన పైవిధంగా బదులిచ్చారు.

ఒపెక్‌తో ముడిపడి ఉన్న ఇతర దేశాలు మందగిస్తున్న ఆర్థిక వ్యవస్థకు ప్రతిస్పందనగా రోజుకు 2 మిలియన్ బ్యారెళ్ల చమురు ఉత్పత్తిని తగ్గించే ప్రణాళికలను ప్రకటించిన నేపథ్యంలో సౌదీ అరేబియా పరి ణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని బైడెన్ చెప్పారు. అమెరికా జాతీయ భద్రతా సలహాదారు జేక్ సులివన్ విలేకరులతో మాట్లాడుతూ సౌదీ అరేబియాతో సంబంధాన్ని అమెరికా పునఃపరిశీలిస్తున్నట్లు స్పష్టం చేశారు.

## వైసిపి దుష్ట పరిపాలనకు చరమగీతం పాడుదాం : రమేష్‌కుమార్‌రెడ్డి

● రాయచోటిలో బాదుడే బాదుడు



**రాయచోటి (చైతన్యరథం) అక్టోబర్ 12:** రాష్ట్రంలో అవినీతి,అరాచక పాలనను సాగిస్తున్న వైసిపి ప్రభుత్వానికి చమరగీతం పాడుదామని రాయచోటి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం రాయచోటి మండల పరిధిలోని వరిగ పాపిరెడ్డిగారిపల్లె గ్రామంలో బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలోని బలిజపల్లి, కురవపల్లి, పాపిరెడ్డి పల్లెల్లో ఇంటింటికి తిరిగి వైసిపి ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక పాలన గురించి, అవినీతి అక్రమాల గురించి ప్రజలకు వివరించారు. జగన్ ప్రభుత్వంపై విసిగి పోయిన ప్రజలు టిడిపి గూటికి చేరుతున్నారని చెప్పారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి పెరిగిన నిత్యావసర వస్తువులు ధరలు, బస్సు చార్జీలు,పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్, కరెంటు చార్జీలు, ఇంటి పన్నులు విపరీతంగా పెరగడంతో సామాన్య ప్రజలు అల్లాడిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోవు ఎన్నికలలో టిడిపి తప్పక అధికారంలోకి వస్తుందని, పార్టీ విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్ భాషా, గ్రామ నేతలు కొండెటి రామాంజనేయులు, అంజనేయులు,హనుమంతు రెడ్డి,నరసింహులు, రాయచోటి పట్టణ టిడిపి ఆధ్యక్షులు బోనమల ఖాదర్‌వలీ, మండల టిడిపి అధ్యక్షులు మురికినాటి వెంకటసుబ్బారెడ్డి,మాజీ సర్పంచ్ జిలానిబాష, సాయి, రవి, రామ్మోహన, రామ్మోహన్ రెడ్డి, రాజంపేట టిడిపి కార్యదర్శి బాబురెడ్డి, రవిరెడ్డి, అజంతుల్లా తదితర గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సామాన్య ప్రజలు జీవించడమే కష్టంగా మారింది



**డోన్ (చైతన్యరథం) అక్టోబర్ 12:** డోన్ పట్టణములో 2వ వార్డు నందు టీడీపీ నేత చాటకొండ శ్రీనివాసులు బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ ధర్మవరం సుబ్బారెడ్డి ఇంటింటికి తిరుగుతూ వైసిపి ప్రభుత్వం చేస్తున్న ప్రజావ్యతిరేక పాలనను ప్రజలకు వివరించారు. ఈ పాలనలో సామాన్య ప్రజలు జీవించడానికి కష్టంగా ఉందని అన్నారు. వైసిపి ప్రభుత్వం పెంచిన ధరలను ప్రజలకు తెలియజేస్తూ రూపొందించిన కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేశారు.

## మూడు రాజధానులకు మద్దతు ఇవ్వలేదనే నాపై కక్ష


● మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు మండిపాటు



**తిరుపతి (చైతన్యరథం) అక్టోబర్ 12:** వైసీపీ ప్రభుత్వం శాసనమండలిలో ప్రవేశపెట్టిన మూడు రాజధానుల బిల్లుకు మద్దతు ఇవ్వలేదనే నాపై కక్ష కట్టి, అక్రమ కేసులు పెట్టారని మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుపతిలోని మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... అమరావతి రాజదాని కాదని వైసిపి ప్రభుత్వం మూడు రాజధానులను తెరపైకి తెచ్చారన్నారన్నారు. ఈ బిల్లును శాసనమండలిలో ప్రవేశపెట్టినప్పుడు మద్దతు ఇవ్వాలని తనను బెదిరించారని, తాను భయపడలేదన్నారు. కుప్పం నియోజకవర్గంలోని 500 ఎకరాల అటవీ పోరంబోకు భూముల్లో మైనింగ్ జరుగుతుందని, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సహకారంతో జరుగుతున్న మైనింగ్ అక్రమాలను తాను ప్రశ్నించానని కాబట్టే నాపై కక్ష కట్టారని అన్నారు. వైసిపి నాయకులు తమిళనాడు బియ్యాన్ని అక్రమంగా కుప్పంకు తీసుకొచ్చి పాలీష్ చేసి కర్ణాటకు తరలిస్తున్నారని, కర్ణాటకలో తక్కువ ధరకు దొరికే మద్యాన్ని కుప్పం ప్రాంతంలో బెల్టు షాపుల ద్వారా విక్రయాలు చేస్తున్నారని అన్నారు. ఇసుక అక్రమలను ప్రశ్నించినందుకు నాపై కక్ష కట్టి, 307 సెక్షన్లతో మూడు అక్రమ కేసులు పెట్టి, కర్కషంగా వ్యహరించారని అన్నారు. తమిళనాడులో తిప్పి, కుప్పం మీదగా చిత్తూరు సెంట్రల్ జైలుకు తీసుకెళ్లారని తెలిపారు. కనీసం బెయిల్ కూడా రానీయకుండా వ్యవస్థలను మేనేజ్ చేసి, కుప్పంలో ముఖ్యమంత్రి పర్యటన తర్వాత తాను విడుదలయ్యేల వ్యవహరించారని వెల్లడించారు. తాను ఎప్పుడు ఏ తప్పు చేయలేదని, కావాలనే నాపై కక్షసాధింపుకు దిగారని, ప్రజలు రాబోవు రోజుల్లో వైసీపీకి తగిన బుద్ధి చెబుతారని అన్నారు.

## సాగునీటి ప్రాజెక్టులపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలి

● దేవినేని ఉమామహేశ్వరరావు మండిపాటు



**మైలవరం (చైతన్యరథం) అక్టోబర్ 12:** జగన్ ప్రభుత్వంపై టీడీపీ నేత దేవినేని ఉమామహేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రాజెక్టుల గురించి మంత్రులు మాట్లాడలేక.. అధికారులతో మాట్లాడిస్తున్నారని, దమ్ముంటే ప్రాజెక్టుల కోసం పెట్టిన ఖర్చుపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జగన్ ఒక్క ప్రాజెక్టును కూడా పూర్తి చేయకుండా.. చంద్రబాబు పూర్తిచేసిన ప్రాజెక్టులపై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. అసలు ప్రాజెక్టులపై మాట్లాడేందుకు అంబటి రాంబాబు అనర్హుడని పేర్కొన్నారు. అమరావతి రైతులపై వైసీపీ మంత్రులు, నాయకులు చేస్తున్న కారు కూతలను వెనక్కి తీసుకోవాలన్నారు. పులివెందుల, కుప్పంకు నీరెవరిచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. టీడీపీ హయాంలో చేపట్టిన ప్రాజెక్టులను సైతం జగన్‌రెడ్డి అటకెక్కించారని, జగన్ సొంత జిల్లా కడపలో ఒక్క నీటి ప్రాజెక్టు సైతం పూర్తి చేయలేదన్నారు. రాయలసీమ ఎత్తిపోతల పథకమంటూ ప్రచారం చేశారు అది ఏమైందో చెప్పాలన్నారు. 5 కోట్ల ఆంధ్రప్రదేశ్ ప్రజలు అమరావతి ప్రజా రాజధానిగా ఉండాలని కోరుకుంటున్నారని, కానీ వైసీపీ నేతలు మాత్రం తమ అధికార పదవుల కోసం రాజధానిపై విషం చిమ్ముతున్నారని అన్నారు. మైలవరం ఎమ్మెల్యే కృష్ణా నదిలో ఇసుక దోచేసుకుంటున్నాడన,ఇ భవానిపురం దర్గా దగ్గర నుంచి వందల లారీల ఇసుక హైదరాబాద్, మద్రాసు నిత్యం తరలిపోతున్నా అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. మైలవరం నియోజకవర్గంలో ఆత్మీయ సమావేశాలు ఏర్పాటు చేసి స్థానికంగా ఉన్న ప్రజల సమస్యల్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వెళ్తున్నామని, డిసెంబర్ మెదటి వారంలో నియోజకవర్గంలో పాదయాత్ర చేపడతానని దేవినేని ఉమా స్పష్టం చేశారు.

## రాష్ట్రంలో సామాన్యులు బతికే పరిస్థితులు లేవు

● నిమ్మక జయక్రిష్ణ అధ్వర్యంలో బాదుడే బాదుడు



**పాలకొండ (చైతన్యరథం) అక్టోబర్ 12:** రాష్ట్రంలో సామాన్యులు బతికే పరిస్థితులు లేవని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ నిమ్మక జయక్రిష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. భామిని మండలం లివిరి, దిమ్మిడి జోల, నల్లారాయి గూడ, పాలిసు కోట, గ్రామ పంచాయతీలో నిర్వహించిన బాదుడే బాదుడు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నిత్యవసర సరుకులు నుండి విద్యుత్ బిల్లులు, మొదలుకుని,పెట్రోల్, డీజిల్, ఆర్టీసీ చార్జీలు వరకు అన్నింటి పైన కూడా అధిక చార్జీలు వసూలు చేసి సామాన్యుడిని దోచుకొని తింటున్నారని ఆక్షేపించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బోగాపురపు రవినాయుడు, మేడిబోయిన జగదీశ్వరరావు, వలురోతు ప్రకాష్‌రావు నాయుడు, సవలాపురపు రమణారావు(రాజు), సవలాపురపుభాస్కర్‌రావు, మాజీఎంపీపీ-భూపతి ఆనంద్‌రావు, అంపిలికేశవరావు, బోగాపురపు అప్పలనాయుడు, సాకేటి రామారావు, లోపింటి రాజేష్, పోలాకి రాంబాబు, గురిబిల్లి లక్ష్మీపతినాయుడు, వలరోతు మన్మధ, గొడబ చినబాబు, అంగూరు దశాలనాయుడు, విన్నింటి సంజీవరావు, భూపతిప్రభాకర్, ఆనంద్, మన్మధరావు, కొండలరావు, కోరాద ప్రకాష్, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో అరాచకం సృష్టిస్తున్న వైసీపీ ప్రభుత్వం

● ముద్దరబోయిన వెంకటేశ్వరరావు ఆగ్రహం



**నూజివీడు (చైతన్యరథం) అక్టోబర్ 12:** జగన్ మాయ మాటలు, మోసపూరిత హామీలను నమ్మి ఎవరైతే ఓట్లు వేసి గెలిపించారో అదే ప్రజల జీవితాలను జగన్‌రెడ్డి ఛిణంగా పెట్టి రాష్ట్రంలో అరాచకం సృష్టిస్తున్నారని నూజివీడు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ ముద్దరబోయిన వెంకటేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం నూజివీడు పట్టణంలోని 18వ వార్డులో పర్యటించిన ఆయన జగన్ ప్రభుత్వం చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నూజివీడు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మల్లి శెట్టి జగదీష్, ప్రధాన కార్యదర్శి పల్లి నాగరాజు, పట్టణ క్లస్టర్ ఇన్‌ఛార్జ్ మండ శ్రీనివాసరావు, చలమాల కిరణ్ కుమార్, కౌన్సిలర్ దాసరి స్వామి, మందపాటి నాని, సీతారామయ్య, వలసపల్లి కుమారస్వామి, ఎర్రం శెట్టి ప్రసాద్, శోభ రాణి, మారగాని జగన్, మాజీ కౌన్సిలర్ పాదం సత్యనారాయణ, కౌన్సిలర్ యార్లగడ్డ ప్రసాద్, వేమూరి కృష్ణ, రాష్ట్ర బీసీ సెల్ నాయకులు తలవంటి రాజశేఖర్, నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ నాయకులు యనమందల సత్యనారాయణ (నాని), ఏలూరు పార్లమెంట్ మైనార్టీ సెల్ సెక్రెటరీ షేక్ సుభాని, గొళ్ళ చింతాలు, వజీర్, రాయి రంగారావు, షేక్ మునాఫ్, కొలుసు శివ, కటురి దుర్గ ప్రసాద్, తల్లిబోయిన వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలపై భారం వేస్తూ ప్రజల్ని పీక్కుతింటున్న జగన్‌రెడ్డి

● జమ్మలమడుగులో భూపేష్‌రెడ్డి బాదుడే బాదుడు



**జమ్మలమడుగు (చైతన్యరథం) అక్టోబర్ 12:** జగన్‌రెడ్డి మూడున్నరేళ్లలో రాష్ట్రాన్ని అన్ని విధాలుగా సర్వనాశనం చేశారని నిత్యం ప్రజలపై పన్నుల బాదుడు, ధరల భారం వేస్తూ ప్రజల్ని పీక్కుతింటున్నారని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ దేవగుడి భూపేష్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం పెద్దమడియం మండల కేంద్రంలో నిర్వహించిన బాదుడే బాదుడు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎండగడుతూ పార్టీ ఆధ్వర్యంలో రూపొందించిన కరపత్రాలను ఆయన ఇంటింటికి తిరిగి పంపిణీ చేశారు. సంక్షేమం పేరుతో రాష్ట్రాన్ని లూటీ చేస్తున్న జగన్‌రెడ్డి... ఇంత వరకు గ్రామాల అభివృద్ధిపై దృష్టి పెట్టకపోవడం దారుణమన్నారు. ముస్లిం మైనార్టీలకు కేటాయించిన దుల్హన్ పథకానికి కూడా అనేక ఆంక్షలు పెట్టడం శోచనీయమన్నారు. 2023లో జరిగే పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల కోసం ఉద్యోగస్తులు, నిరుద్యోగ యువత, పెద్దఎత్తున ఓటు నమోదు చేసుకోని ఆయన గెలుపుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, దేవగుడి అభిమానులు పాల్గొన్నారు.

# ముంపు ప్రాంత బాధితుల్ని పట్టించుకోవాలి

● అనంతపురంలో సహాయక చర్యలు చేపట్టిన టీడీపీ శ్రేణులు



**అనంతపురం (చైతన్యరథం) అక్టోబర్ 12:** అనంతపురం జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలకు ఆలమూరు చెరువు నీళ్లు కిందకు వదలడంతో ముంపు ప్రాంతాలన్నీ నీటమునిగాయి. పట్టణంలోని 41,45,47 డివిజన్ ప్రాంతాలలోని ఇళ్లలోకి నీరు చేరడంతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత రెండు రోజుల నుంచి వరద నీటిలో కాలం వెళ్లదీస్తున్న వారికి వైకుంఠం ప్రభాకర్ చౌదరి బాసటగా నిలిచారు. దళవాయి పెద్ద మారెప్ప, దలవాయి వెంకటనారాయణ, సిమెంట్ పోలన్న ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు సహాయక చర్యలు ప్రారంభించారు. అందులో భాగంగా దాదాపు పదివేల మందికి భోజన సదుపాయాలు, నీటి సదుపాయం నిత్యవసర సరుకులు అందజేస్తున్నారు. వర్షాలు అధికంగా కురుస్తున్న నేపథ్యంలో ఆలమూరు చెరువు నిండే ప్రమాదం ఉందని తాము ముందుగానే అధికారుల దృష్టి తీసుకొచ్చినా పట్టించుకోలేదన్నారు. స్థానిక వైసీపీ నేతలు సైతం బాధితుల్ని పట్టించుకోకుండా వారి సమస్యలను గాలికొదిలేశారని, కనీసం తాగేందుకు మంచినీళ్లు కూడా లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి ముంపు బాధితుల్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ పేరు తొలగించడం దారుణం

● కోట్ల సుజాతమ్మ ఆధ్వర్యంలో శ్రేణుల రిలే నిరాహార దీక్ష



**కర్నూలు (చైతన్యరథం) అక్టోబర్ 12:** విజయవాడలోని హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు తొలగిస్తే సీఎం జగన్‌రెడ్డి ప్రజల్లో చరిత్రహీనుడుగా నిలిచిపోతారని, పేరు మార్పు దారుణమని ఆలూరులోని టీడీపీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వర్సిటీ పేరు మార్పును వ్యతిరేకిస్తూ గురువారం కోట్ల సుజాతమ్మ ఆధ్వర్యంలో పలువురు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రస్తుతం ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు జరుగుతున్న క్రమంలో ఆయనకు భారతరత్న ఇవ్వాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. ఇలా ఉంటే, హెల్త్ యూనివర్సిటీకి జీవం పోసిన ఎన్టీఆర్‌ను గౌరవిస్తూ, అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు 1998లో హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు పెట్టారన్నారు. అయితే ప్రస్తుత సీఎం జగన్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీకి చెందిన రూ.400 కోట్లు నిధులు దారి మళ్లించి దుర్వినియోగం చేశారన్నారు. జిల్లాకు వైఎస్ఆర్ పేరును కలుపగా, టీడీపీ ప్రభుత్వం ఆ పేరును తొలగించలేదన్నారు. అయితే సీఎం జగన్‌రెడ్డి వైఎస్ఆర్ కడప జిల్లాలో కడప పేరును తొలగించి జిల్లా చరిత్రను కనుమరుగు చేశారన్నారు. అలాంటి వ్యక్తి ఇపుడు ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరును తొలగించి, తన తండ్రి వైఎస్ఆర్ పేరు పెట్టడం ఎంత వరకు సబబు అన్నారు. హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరును కొనసాగించాలని, లేదంటే జగన్‌రెడ్డి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు.

# బోయల సత్యాగ్రహ దీక్షకు బీటీ నాయుడు సంఘీభావం




**విజయవాడ (చైతన్యరథం) అక్టోబర్ 12:** గత 11రోజులుగా విజయవాడ ధర్నా చౌక్ నందు పెనుకొండ ఈశ్వరయ్య ఆధ్వర్యంలో వాల్మీకి బోయలు చేపట్టిన సత్యాగ్రహ దీక్షకు టీడీపీ సీనియర్ నేత వాల్మీకి జాతీయ ఐక్యపోరాట సమితి జాతీయ అధ్యక్షులు బి.టి నాయుడు సంఘీభావం తెలిపారు. వాల్మీకి సాధికారిక రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పూల నాగరాజు, వాల్మీకి సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు అంబికా లక్ష్మీనారాయణ, వాల్మీకి సాధికారిక నంద్యాల జిల్లా కన్వీనర్ బోయ రామక్రిష్ణ, గిద్దలూరు అశ్విని కుమార్, కడప జిల్లా కన్వీనర్ బోయ మల్లికార్జున తదితరులు మద్దతు తెలిపారు. బోయలను ఎస్టీ జాబితాల చేర్చాలని వారు డిమాండ్ చేశారు.

## నోటిపారుదల శాఖ మంత్రిగా మారిన అంబటి రాంబాబు

● మండలి బుద్ధప్రసాద్ ఆగ్రహం



అవనిగడ్డ (చైతన్యరథం) అక్టోబర్ 12: అంబటి రాంబాబు రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి కాదని నోటిపారుదల శాఖ మంత్రి అని మాజీ డిప్యూటీ స్పీకర్ మండలి బుద్ధ ప్రసాద్ అన్నారు. బుధవారం కోడూరు మండల దిగు ప్రాంతంలో నీట మునిగిన వరి నాట్లను, నారుమడులను బుద్ధ ప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు వారు ఎదుర్కొంటున్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. కోడూరు మండల దిగు ప్రాంతంలో గత మూడు సంవత్సరాలుగా సుమారు 3,4 వేల ఎకరాలు ముంపుకు గురై పంట వేసిన సన్న, చిన్న కారు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వీరికి వ్యవసాయమే తప్ప మరొక ఆధారం లేదని తెలిపారు. కానీ ప్రస్తుత ప్రభుత్వం రైతుల సమస్యలు పట్టించుకోవాలని కోరినా మాటలతో ఎదురు దాడి చేస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో రైతులకి ఇలాంటి దుర్భర పరిస్థితి ఎప్పుడు ఎదురవలేదని.. ఏమైనా సమస్యలు ఉంటే వాటిపై వెంటనే స్పందించి అప్పటి నీటిపారుదల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు దృష్టికి తీసుకొచ్చిన వెంటనే స్పందించి తగు చర్యలు చేపట్టేవారని తెలిపారు. గతంలో నీటి సంఘాల కారణంగా డ్రైనేజీ, సాగునీటి సమస్యలున్నా అవి వెంటనే పరిష్కరించే వారని, ప్రస్తుత నీటిపారుదల శాఖ మంత్రిగా ఉన్న అంబటి రాంబాబు గత కొద్ది రోజుల క్రితం కోడూరు పర్యటనలో.. స్థానిక రైతులు పడుతున్న ఇబ్బందులపై దృష్టి సారించకుండా గత ప్రభుత్వాన్ని విమర్శించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్థానిక రైతుల సమస్యలను గుర్తించి.. వాటిని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.

## ప్రజల్ని నమ్మించి మోసం చేయడమే జగన్ లక్ష్యం : బగ్గు రమణమూర్తి



నరసన్నపేట (చైతన్యరథం) అక్టోబర్ 12: ఏపీ ప్రజల్ని జగన్‌రెడ్డి నమ్మించి మోసం చేశారని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ బగ్గు రమణమూర్తి ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం బాదుడే -బాదుడు కార్యక్రమంలో భాగంగా పోలాకి మండలం బెలమర పాలవలస గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఒకే రాష్ట్రం ఒకే రాజధాని అంటూ నినాదాలు చేశారు.

## అమరావతి రైతులకు మా పూర్తి మద్దతు ఉంటుంది

● ఉమ్మడి విజయనగరం టీడీపీ నేతల వెల్లడి

విజయనగరం (చైతన్యరథం) అక్టోబర్ 12: అమరావతి రైతులు చేపట్టిన పాదయాత్రను విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ నిర్ణయించింది. బుధవారం విజయనగరంలోని అశోక్‌గజపతిరాజు బంగ్లాలో నిర్వహించిన మీడియా సమావేశంలో పలువురు టీడీపీ నేతలు మాట్లాడుతూ... అమరావతి రైతులు చేపట్టిన పాదయాత్రపై చర్చించి పలు నిర్ణయాలు తీసుకున్నామని, రైతుల పాదయాత్రకు తాము అండగా ఉంటామన్నారు. ఏ నియోజకవర్గానికి ఆ నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి బాధ్యత తీసుకుని భారీఎత్తున నాయకులు, కార్యకర్తలను సమీకరించడంతో పాటు పాదయాత్రలో పాల్గొనే రైతులకు భోజన ఏర్పాట్లుచేయాలని సమావేశం అభిప్రాయపడింది. ఇంకా పాదయాత్రకు రక్షణగా టీడీపీ శ్రేణులు ఉండాలని, ఒకవేళ ఎక్కడైనా ఎవరైనా గొడవలు సృష్టిస్తే తిప్పికొట్టేందుకు సిద్ధం కావాలని సమావేశం నిర్ణయించింది. తమకు జరిగిన అన్యాయంపై అరసవిల్లిలో దేవుడికి మొర పెట్టుకునేందుకు వస్తున్న అమరావతి రైతులకు అండగా వుండాల్సిన అవసరం ఉందని, రాష్ట్ర రాజధానికి అవసరమైన 30వేల ఎకరాలు ఇచ్చిన వారికి రక్షణ కల్పించడం బాధ్యతగా తీసుకోవాలని సమావేశం అభిప్రాయపడింది.



భావితరాలకు అవసరమైన రాజధాని కోసం పోరాటం చేస్తున్న అమరావతి రైతులకు మద్దతు ఇవ్వాలని, ఇందుకు జిల్లాలో నాయకుల నుంచి కార్యకర్తల వరకు సన్నద్ధంగా వుండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు చీపురుపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కిమిడి నాగార్జున, పొలిట్ బ్యూరో సభ్యులు, సాలూరు ఇన్‌చార్జ్ గుమ్మడి సంధ్యారాణి, మాజీ ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్, రాజాం ఇన్‌చార్జ్ కొండ్రు మురళీమోహన్, గజపతినగరం ఇన్‌చార్జ్ కొండపల్లి అప్పలనాయుడు, నెల్లిమర్ల ఇన్‌చార్జ్ పతివాడ నారాయణస్వామి నాయుడు, పార్వతీపురం ఇన్‌చార్జ్ బొబ్బిలి చిరంజీవులు, కురుపం ఇన్‌చార్జ్ తోయక జగదీశ్వరి, విజయనగరం పార్లమెంట్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఐవిపి రాజు, రాష్ట్ర పార్టీ కార్యనిర్వహక కార్యదర్శి కరణం శివరామకృష్ణ పాల్గొన్నారు.

## వరద బాధితుల్ని ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం

● అనంతలో ముంపుకు గురైన ప్రాంతాల్లో పర్యటించిన ప్రభాకర్‌చౌదరి



అనంతపురం (చైతన్యరథం) అక్టోబర్ 12: కరవుకు చిరునామాగా చెప్పుకునే అనంతపురం జలమయమైంది. అనేక కాలనీల్లోకి వరద నీరు పెద్ద ఎత్తున ప్రవేశించటంతో జనావాసాలన్నీ జలదిగ్బంధమయ్యాయి. మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి.. ఎగువ ప్రాంతం నుంచి వరద పోటెత్తింది. యాలేరు, ఆలమూరు చెరువుల నుంచి వరద అనంతపురం నగరాన్ని ముంచెత్తింది. ఆలమూరు చెరువు నుంచి నడిమివంకకు ఎన్నడూ లేనంతగా భారీ ప్రవాహం వచ్చింది. దాంతోపాటు నడిమివంక ఆక్రమణలకు గురికావటంతో ప్రవాహం వెళ్లడానికి దారిలేక కాలనీలను చుట్టుముట్టింది. నగరంలోని సోమనాథనగర్, రంగస్వామినగర్‌లతోపాటు.. అనంతపురం గ్రామీణ మండలంలోని గౌరవ గార్డెన్స్, రుద్రంపేట పంచాయతీ, యువజన కాలనీ పూర్తిస్థాయిలో జలదిగ్బంధంలో ఉన్నాయి. ఇళ్లలోకి వరద ప్రవేశించటంతో.. అర్ధరాత్రి నుంచి ప్రజలు మిద్దెలపైకి వెళ్లి భయంగా గడిపారు. అనేక కాలనీల్లో మూడు అడుగుల మేర వరద ప్రవహిస్తూనే ఉంది. అనంతపురం గ్రామీణ మండలంలోని మరువవంక పొడవునా.. కాలనీలను వరదనీరు ముంచెత్తింది. లోతట్టులోని ఇళ్లలోకి వరదనీరు ప్రవేశించటంతో.. నిత్యావసర వస్తువులతో పాటు ఖరీదైన ఎలక్ట్రానిక్ వస్తువులన్నీ పనికిరాకుండా పోయాయి. మధ్యాహ్నం వరకు అధికారులు ఎక్కడా ఉపశమన చర్యలు చేపట్టలేకపోయారు. ప్రభుత్వ తీరుపై మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ ప్రభాకర్ చౌదరి ఆగ్రహం వ్యక్తం చేశారు. వరద ముంపు కాలనీల్లో ఆయన పర్యటించారు. వరద బాధితుల్ని ఆదుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ముంపు ప్రాంత ప్రజలు ఆహారం, తాగునీటి కోసం నానా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. 40,41,45,47,48,50 డివిజన్లలో ప్రభాకర్ చౌదరి ఆధ్వర్యంలో పది వేల మందికి అల్పాహారం, భోజనం,త్రాగు నీరు పంపిణీ చేశారు.

## ముంపు ప్రాంతాల్లో పర్యటించిన బండారు శ్రావణిశ్రీ



శింగనమల (చైతన్యరథం) అక్టోబర్ 12 : శింగనమల నియోజకవర్గం బుక్కరాయసముద్రం మండలం గోవిందంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని దండోరా కాలనీలో నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ బండారు శ్రావణిశ్రీ పర్యటించారు. గత మంగళవారం కురిసిన వర్షానికి ఇళ్లు అన్ని ముంపుకు గురైయ్యాయని, ఈ పరిస్థితిలో నిరాశ్రయులైన పేదలకు శ్రావణి శ్రీ మనోధైర్యం కల్పించి వరద బాధితులకు భోజనం అందజేశారు. వరద నీటిలో జనం చిక్కుకున్నా ఇంత వరకు ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమని, ముంపుకు గురైన ప్రతి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని శ్రావణి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.